www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 20 ఏప్రిల్ 2024 8 పేజీలు
తూర్పుగోదావరి కాకినాడ కోనసీమ

బిఫామ్ ఏదైనా యూనిఫామ్ బాబుదే...

మేమంతా సిద్ధం సభలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి
18వ రోజు కాకినాడ జిల్లాలో సాగిన బస్సు యాత్ర

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

బి ఫామ్ ఏ పార్టీది అయినా యూనిఫామ్ మాత్రం చంద్రబాబుదేనని, ఇదీ నేడు రాష్ట్రంలో ఉన్న ప్రతిపక్షాల కూటమి పరిస్థితి అని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 18వ రోజు మేమంతా సిద్ధం బస్సు యాత్ర శుక్రవారం కాకినాడ జిల్లాలో సాగింది. తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం ఎస్‌టి.రాజాపురంలోని విడిది కేంద్రం నుంచి యాత్ర పెద్దాపురం, కాకినాడ నియోజకవర్గాల్లో సాగింది. కాఇకనాడలోన అచ్చంపేట జంక్షన్ వద్ద జగన బహిరంగ సభలో మాట్లాడారు. 'చంద్రబాబు సిట్ అంటే సిట్ స్టాండ్ అంటే స్టాండ్‌లో ఉన్న ప్యాకేజి స్టార్ కంటే పిఠాపురంలో ఉన్న మన నిజమైన లోకల్ హీరో వంగా గీత మీకు మంచి చేస్తుంది. లోకల్ హీరో వర్సెస్ సినిమా హీరో ఎన్నికల్లో లోకల్ హీరోకే వేయాలి" అని ఆయన అన్నారు. నేడు రాష్ట్రంలో క్లాస్ వార్ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన పేదల వ్యతిరేక కూటమిని ఓడించేందుకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. సాధ్యం కాని హామీలతో మళ్లీ రాష్ట్ర ప్రజలను మోసం చేసెందుకు చంద్రబాబు సిద్ధమయ్యారన్నారు. జగన్ వస్తే ఊళ్లో సచివాలయం కొనసాగుతుంది, పథకాలు ఇంటికి వస్తాయి, బాబుకు ఓటేస్తే ఇవన్నీ ఆగిపోతాయన్నారు. ఫ్యాన్‌కు ఓటేస్తేనే ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీష్ మీడియం చదువులు అందుతాయన్నారు. టోఫెల్ ట్రైనింగ్ నుంచి ట్యాబ్‌ల వరకు అన్నీ అందుతాయన్నారు. పేదల పిల్లలు మాట్లాడే ఇంగ్లీషుకు పెత్తందారుల పిల్లలు కూడా అసూయ పడతారన్నారు. చంద్రబాబకు ఓటేస్తే పిల్లలకు అందుతున్న ప్రతి లబ్ధి ఆగిపోతుందన్నారు. చంద్రబాబుకు ఓటేస్తే అన్నీ కత్తిరింపులు.. ముగింపులే ఉంటాయన్నారు. ఓటేయడంలో ఏ మాత్రం పొరపాటు జరిగినా మళ్ళీ చంద్రముఖి నిద్ర లేస్తుందన్నారు. ఓటు వేసే ముందు ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలన్నారు. ఎవరి వల్ల మంచి జరిగిందో వాళ్లకు మాత్రమే ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికలు వచ్చే ఐదేళ్లల్లో ప్రజల తలరాతలు మార్చే ఎన్నికలన్నారు. 'మంచి చేసిన మీ బిడ్డ పాలన కావాలా.. లేక రాష్ట్రాన్ని దోచుకొని పంచుకునే పెత్తందారుల కూటమి పాలన కావాలా?' అని ప్రశ్నించారు.

జ్వరం వస్తేనే హైదరాబాద్ వెళ్లిపోయే సినిమా హీరో ప్రజలకు ఏం మంచి చేస్తారని పవన్‌కళ్యాణ్‌ను ఉద్దేశించి అన్నారు. నిజమైన లోకల్ హీరోకి ఓటేవేయాలని సూచించారు. చంద్రబాబు తన మనుషులను పంపితే ఏర్పాటైందే కూటమి అన్నారు. కూటమిలో ప్యాకేజి స్టార్ టికెట్లు ఎవరికీ ఇవ్వాలో కూడా చంద్రబాబే నిర్ణయిస్తారన్నారు. కూటమిలో నిర్ణయాలు అన్నీ చంద్రబాబువే అన్నారు.

కూటమిలో ఉన్న వదినమ్మ చంద్రబాబు చేరమంటే కాంగ్రెస్‌లో చేరిందన్నారు. బిజెపికి ట్రాన్స్ ఫర్ చేయగానే బిజెపిలో చేరిందని, చంద్రబాబు చెప్పగానే సొంత తండ్రికి వెన్నుపోటు పొడిచిందన్నారు. ఇదీ చంద్రబాబు కోసం మాత్రమే పనిచేస్తున్న వదినమ్మ పరిస్థితి అన్నారు. దీనిపై అందరూ ఆలోచించాలన్నారు. వైసిపి ప్రభుత్వంలో చేసిన మంచి చరిత్రలో నిలిచిపోయే నిజమైన విప్లవత్మక నిర్ణయాలన్నారు. ఇవన్నీ భవిష్యత్ లో కొనసాగాలంటే ప్రతి ఒక్కరూ స్టార్ క్యాంపెయినర్లుగా మారాలన్నారు. పథకాలను ప్రతి ఇంటికీ వివరించాలన్నారు.

ప్రజలకు జగన్ అభివాదం

పిఠాపురం అభ్యర్థి వంగా గీతతో జగన్

ర్యాలీగా వెళ్తున్న కాకినాడ రూరల్ జనసేన అభ్యర్థి పంతం నానాజీ

రెండో రోజు 29 మంది నామినేషన్లు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా రెండోరోజైన శుక్రవారం 29 నామినేషన్లు పడ్డాయి. తూర్పు గోదావరి జిల్లాలో అసెంబ్లీ స్థానాలకు 11 మంది నామినేషన్లు రాజమహేంద్రవరం ఎంపీ స్థానానికి ఒక నామినేషన్ దాఖలైంది. రాజమండ్రి ఎంపీ స్థానానికి బిజెపి అభ్యర్థిగా దగ్గుబాటి పురంధేశ్వరి నామినేషన్ వేశారు. అనపర్తి నుంచి టిడిపి తరుపున నల్లమిల్లి రామకృష్ణారెడ్డి భార్య నల్లమిల్లి మహాలక్ష్మి నామినేషన్ వేశారు. రాజానగరంలో వైసిపి తరుపున జక్కంపూడి రాజా, రాజమహేంద్రవరం రూరల్‌లో టిడిపి తరుపున గోరంట్ల బుచ్చియ్యచౌదరి, కొవ్వూరులో టిడిపి అభ్యర్థిగా ముప్పిడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ అభ్యర్థిగా అరిగెల అరుణకుమారి, నిడదవోలులో జనసేన తరుపున కందుల దుర్గేష్ నామినేషన్ వేశారు. గోపాలపురంలో వైసిపి అభ్యర్థిగా తానేటి వనిత నామినేషన్ వేశారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 10 నామినేషన్లు దాఖలు అయ్యాయి. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ఇద్దరు, అమలాపురం నియోజకవర్గం నుంచి ఒకరు, ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ఐదుగురు, మండపేట నియోజకవర్గం నుంచి ఇద్దరు నామినేషన్ వేశారు. అమలాపురం నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా అయితాబత్తుల అనందరావు, ముమ్మిడివరం నియోజకవర్గంలో సిట్టింగ్ ఎంఎల్ఎ వైసిపి అభ్యర్థిగా నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి పాలెపు ధర్మారావు నామినేషన్ వేశారు.

కాకినాడ జిల్లాలో రెండో రోజు ఐదు నామినేషన్లు పడ్డాయి. కాకినాడ పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి రెండు నామినేషన్లు దాఖలయ్యాయి. జగ్గంపేట, కాకినాడ అర్బన్, తుని, ప్రత్తిపాడు నియోజకవర్గాల నుంచి నామినేషన్లు పడ్డాయి. జగ్గంపేట నుంచి టిడిపి అభ్యర్థిగా జ్యోతుల నెహ్రూ నామినేషన్ వేశారు. కాకినాడ అర్బన్‌కు మాజీ ఎంఎల్ఎ వనమాడి వెంకటేశ్వరరావు నామినేషన్ వేశారు. కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి భారత చైతన్య యువజన పార్టీకి చెందిన అనుష చందక, స్వతంత్ర అభ్యర్థిగా గిడ్ల సింహాచలం నామినేషన్లు వేశారు.

కార్టూ'నిజం'

సార్‌కెప్పుడూ అలాంటి వాటితో ఓట్లు అడుక్కునే అవసరం లేదయ్యా!!!

యానాంలో పోలింగ్ ప్రశాంతం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి పార్లమెంట్ నియోజకవర్గానికి శుక్రవారం జరిగిన ఎన్నికల పోలింగ్ యానాంలో ప్రశాంతంగా జరిగింది. యానాం అసెంబ్లీ నియోజకవర్గంలోని 33 పోలింగ్ బూత్‌లలో పోలింగ్ జరిగింది. సాయంత్రం ఆరు గంటలకు మొత్తంగా 77.33 పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా క్రమేపి ఊపందుకుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రంగా ఉండటంతో పోలింగ్ కొద్దిగా మందగించింది. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభం కాగా 9 గంటలకు సమయానికి 12.59 శాతం, 11 గంటలకు 27.35 శాతం, 1 గంటకు 43.66 శాతం, 3 గంటలకు 56.29 శాతం, 5 గంటలకు 70.59 శాతం 3లో..

కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేసిన ఎంఎల్ఎ అశోక్

యానాంలో పోలింగ్ కేంద్రం వద్ద బారులు తీరిన ఓటర్లు

	గరిష్ఠం	కనిష్ఠం
కాకినాడ	40	26
రాజమహేంద్రవరం	42	27
అమలాపురం	36	26
తుని	38	25
సామర్లకోట	40	27
మండపేట	40	26
పిఠాపురం	41	27
కొత్తపేట	40	27

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్

ప్రజాశక్తి-అమలాపురం

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్ అకౌంటింగ్, వీడియో సర్వేలెన్స్, ఫ్లయింగ్ బందాలకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఫ్లయింగ్ స్టాట్ స్టాటిస్టికల్ సర్వేలెన్స్, వీడియో వీయింగ్ అకౌంటింగ్ బంద సభ్యులతో పార్లమెంట్ అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఖర్చుల గణన గురించి అవగాహన కల్పిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన తర్వాత చేపట్టిన గణాంకాలపై సమీక్షించారు. వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో వ్యయ పరిశీలకులుగా పనిచేశానని సాధారణ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు బందాలు పూర్తిగా సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. బందాలు ఎవరి పరిధిలో పారదర్శకంగా పనిచేయాల్సిన అవసరంఉందన్నారు. అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలకు వినియోగిస్తున్న వాహనాలు సర్టిఫికేషన్ ఆర్వో నుంచి జారీ అయిందా లేదా తనిఖీ చేయాలన్నారు. అనుమతులు సక్రమంగా లేని పక్షంలో వాహనాలు ఆర్వో ద్వారా సీజ్ చేయించాలని సూచించారు. నగదు అక్రమ రవాణా అడ్డుకట్ట వేసేందుకు సంబంధిత బృందాలు తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. ఎక్కడ కూడా నగదు రవాణా ఆస్కారం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. మద్యం విక్రయాలు లిక్కర్ షాపుల ద్వారా ఎన్నికల సమయంలో పెరుగుతున్న ఎడల నిఘాలు మరింత బలోపేతం చేయాలని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ మరియు ఏపీ బేవరీస్ అధికారులకు సూచించారు. వీడియో వియింగ్ బృందం అభ్యర్థుల ఊరేగింపులు ర్యాలీలు, బహిరంగ సభల వీడియోలను సక్రమంగా చిత్రీకరించి అకౌంటింగ్ టీం కు అందించాలని అకౌంటింగ్ టీం నిర్దేశిత రేట్ల ప్రకారం అభ్యర్థులకు సంబంధించిన వ్యయాలను గణించాలని సూచించారు. అదేవిధంగా అకౌంటింగ్ షాడో రిజిష్టర్లను నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన ప్రక్రియకు సంబంధించి రిజిష్టర్లను వారు పరిశీలించారు. నిర్దేశిత వ్యవధిలో వ్యయ పరిశీలకులచే బృందాలు వ్యయ గణాంకాలపై నిర్వహిస్తున్న రిజిష్టర్లను తనిఖీ చేయించుకోవాలన్నారు. నామినేషన్లు వేసిన తేదీ నుండి మరింత అప్రమత్తంగా గణాంకాలు చేపట్టాలన్నారు. బ్యాంకులలో నగదు లావాదేవీలు రోజువారీ నివేదికను జిల్లా ఎన్నికల అధికారికి ఎల్డీఎం సమర్పించాలని సూచించారు. మరో వ్యయ పరిశీలకులు రాహుల్ మాట్లాడుతూ ఎన్నికల్లో మద్యం, నగదు, ఉచిత వస్తువుల పంపిణీ జరగకుండా పర్యవేక్షించాలన్నారు. శాంతియుతంగా ఎన్నికల ప్రక్రియను ముగించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. సాధారణ ఎన్నికలు అత్యంత ఖర్చుతో కూడుకున్నాయని అభ్యర్థుల ఖర్చుపై ఎన్నికల సంఘం పరిమితి విధించినందున ఆ ప్రకారం మాత్రమే ఖర్చు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరీ అధికారి రామనాథం, నోడల్ అధికారి మురళీ కృష్ణ, జిల్లా రవాణా అధికారి అశోక్ ప్రతాప్ రావు, ఎంసిఎంసి కమిటీ సభ్యులు ఎల్ డిఎంకె శ్యాంబాబు, డిఐపిఆర్ఓ కె.లక్ష్మీనారాయణ, దూరదర్శన్ రిపోర్టర్ మూర్తి, వివిధ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న వ్యయ పరిశీలకులు ఉమేష్ కుమార్

కొవ్వూరు తరలి వెళ్లిన టిడిపి నాయకులు

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం నుంచి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు శుక్రవారం ఉదయం కొవ్వూరు ముప్పిడి వెంకటేశ్వరావు ఎంఎల్ఎ అభ్యర్థిగా నామినేషన్ వేస్తున్న సందర్భంగా కొవ్వూరు తరలివెళ్లారు. టిడిపి నాయకులు ఆళ్ల హరిబాబు కేతాసాహెబ్, నాదల శ్రీరాం చౌదరి, కొఠారు అశోక్ బాబు ఆధ్వర్యంలో ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు చాగల్లు నుండి పంగిడి మీదగా కొవ్వూరు తరలి వెళ్లారు. కార్యక్రమంలో మండలంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు

చాగల్లులో 'ప్రజా ఆశీర్వాదం'

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు గ్రామంలో కొత్తపేట జట్ల వారి వీధిలో శుక్రవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి తలారి వెంకట్రావు పాల్గొన్నారు. గడప గడపకూ వెళ్లి రాబోవు అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి తమను గెలిపించాలన్నారు. కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు డాక్టర్ చెల్లింకల దుర్గా మల్లేశ్వరరావు, నాయకులు జట్ల ఏడుకొండలు బొర్రా కృష్ణ, ఇంటిరాజు ముళ్ళపూడి ఉదయభాస్కరరావు, జాలెం వెంకట్రావు, నియోజవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

జేగురుపాడులో వైసిపి ఇంటింటా ప్రచారం

ప్రజాశక్తి- కడియం

వైసిపి ఇంటింటా ప్రచారాన్ని పార్టీ కుటుంబ సభ్యులతో కలసి గ్రామసర్పంచ్, మండల పార్టీఅధ్యక్షుడు యాదలసతీష్ చంద్ర స్టాలిన్ శుక్రవారం చేపట్టారు. ఎంపిటిసి సభ్యుడు ఆకులసుధాకర్, సచివాలయ కన్వీనర్లు పుట్ట బుజ్జి, బుడ్డిగ లక్ష్మణరావు, వరసాల మాధవరావు, ఫిషర్మెన్ సొసైటీ ప్రెసిడెంట్ సాకా కిరణ్ కుమార్తో ఆయన ఓటర్లను కలిసి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమం లో మాజీ ఎంపిటిసి సభ్యుడు నాగిరెడ్డి శివాజీ, నాయకులు బల్ల అన్నవరం, మద్దుకూరి గోపి, బోడపాటిచిన్నారావు ఇటీవల రాజీనామాలు చేసిన గ్రామ సచివాలయ వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

8 మంది వాలంటీర్ల రాజీనామా

ప్రజాశక్తి-తాళ్లపూడి

పెద్దేవం గ్రామానికి చెందిన 8 మంది వాలంటీర్లు శుక్రవారం తమ విధులకు రాజీనామా చేశారు. తమ రాజీనామా పత్రాలను ఎంపిడిఒ రమణకు అంద జేశారు. వాలంటీర్లు మాట్లాడుతూ టిడిపి నాయకుల ఆరో పణలకు విసిగి తమ విధులకు రాజీనామా చేస్తున్నామని అన్నారు.

ప్రచార వాహనాలకు అనుమతులు తప్పనిసరి

ప్రజాశక్తి-కడియం

మండలం లోని గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రచారవాహనాలకు అనుమతులు తప్పనిసరని కడియం ఎంపిడిఒ జి.రాజ్ మనోజ్ తెలిపారు. పొట్టిలంక లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టును శుక్రవారం ఆయన పరిశీలించారు. ప్రతి వాహనాన్ని పరిశీలించాలని స్థానిక అధికారులకు సూచనలు చేశారు. అనంతరం వివిధ గ్రామలైన జేగురుపాడు, కడియపులంక, మురమండ, మాధవ రాయుడుపాలెం, కడియం తదితర గ్రామాల్లో తిరుగుతున్న వివిధ పార్టీలకు చెందిన ప్రచార వాహనాలను తనిఖీ చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల కార్యదర్శులకు ఎన్నికల ప్రవర్తన నియమావళి పై పలు సూచనలు చేశారు.

ప్రచార వాహనాల అనుమతులు పరిశీలిస్తున్న ఎంపిడిఒ

ఆరోగ్య రక్షణపై అవగాహన ర్యాలీలు

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని పిహెచ్సి సిబ్బంది శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అవగాహనా ర్యాలీలు నిర్వహించారు.

ఆలమూరు ప్రజల ఆరోగ్య రక్షణకు డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం ద్వారా చర్యలు చేపట్టామని పిహెచ్సి వైద్యాధి కారులు డాక్టర్ సువర్ల నాయుడు, డాక్టర్ మల్లికార్జున్రావు, డాక్టర్ పి.భవాని శంకర్ అన్నారు. మండలంలోని చొప్పెల్ల, పెదపళ్ల పిహెచ్సిల పరిధిలో సిబ్బందితో ప్రజలకు ప్రత్యేక అవగాహనా ర్యాలీ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పరిసరాల శుభ్రత తప్పక పాటించాలన్నారు. ఎండలు అధికంగా ఉన్నాయని, సమయపాలనతో ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. వేసవి దృష్ట్యా ప్రయాణించాలనుకుంటే వడదెబ్బ తగలకుండా ఒఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే సిబ్బంది చెత్త ఉన్న ప్రదేశాల్లో ర్యాలీని ఆపి స్థానికులకు ప్రత్యేక అవగాహనలు కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఒ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సూర్యనారాయణ, హెచ్వి ఎఆర్.బి.మణి, హెచ్ఎస్ శివప్రసాద్, ఎఎన్ఎం శ్రీలక్ష్మి, రాజమణి, ఆశాలు హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.**అయినవిల్లి రూరల్** వీరవల్లి పాలెం పిహెచ్సి ఆధ్వర్యంలో పోతుకూరు గ్రామపంచాయతీ పరిధిలో డాక్టర్ సౌమ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ రాజబాబు ఆధ్వర్యంలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమం సందర్భంగా ర్యాలీ నిర్వహించినారు. డాక్టర్ సౌమ్య ప్రతి ఒక్కరు కూడా పరిసరాలని పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరియు దోమ కాటుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మలేరియా, టైఫాయిడ్ వ్యాపించకుండా ఉంటుందని. మురికి నీరు గుంటలలోను నిల్వ నీరు ఉండడం వలన దోమలు వ్యాప్తి చెందుతాయని అందువలన వాటికి దూరంగా ఉండుటకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపినారు. ఆరోగ్య జాగ్రత్తల గురించి తెలియ చెప్పినారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ రాజబాబు ,సూపర్వైజర్ రామారావు ,ఎఎన్ఎం భవాని, ఎంఎల్ హెచ్పిఒ షారోన్ ,ముద్రగడ చంటి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

హోలిస్టిక్ ప్రోగ్రెస్తో ఇబ్బందులు: యుటిఎఫ్

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

విద్యా సంవత్సరం చివరిలో హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టు పేరుతో అనేక అంశాలను చేర్చి వాటన్నింటినీ నమోదుచేసి ఆన్లైన్ చేయాలని విద్యాశాఖ తరపున ఉత్తర్వులు ఇవ్వడం వల్ల ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురవుతున్నారని యుటిఎఫ్ నాయకులు అన్నారు. కనుక ఈ ఉత్తర్వులు ఉపసంహరించుకునేలా చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ తరపున జిల్లా పాఠశాల విద్యాశాఖ అధికారి వాసుదేవరావుకి విజ్ఞప్తిచేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.జయకర్, ప్రధాన కార్యదర్శి ఎ.షరీఫ్, ప్రకాశరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యా సంవత్సరం చివరిలో విద్యార్థుల రీడింగ్, రైటింగ్ సామర్థ్యాలను, అనేక పారామీటర్లను చేర్చి రిపోర్టు తయారు చేయవలసిందిగా కోరడం వల్ల మూల్యాంకనం చేయడం సరైన పద్ధతిలో జరగదన్నారు. విద్యార్థుల పరీక్షలు కూడా పూర్తయిన సమయంలో ఈ రకమైన మూల్యాంకనం సరైన ఫలితాలను ఇవ్వదని కనుక ఉపసంహరించుకోవాలని కోరామన్నారు. దీనిపై డిఇఒ స్పందిస్తూ ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని తెలియజేశారు.

నాణ్యతా ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురంరూరల్

నాణ్యత ప్రమాణాలతో ధాన్యం కొనుగోలు చేస్తారని జిల్లా వ్యవసాయ అధికారి వి.బోసు బాబు అన్నారు శుక్రవారం వెదురుమూడి రైతు భరోసా కేంద్రం వద్ద నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లావ్యవసాయ అధికారి బోసు బాబు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రిజిస్ట్రర్లు వెరిఫికేషన్, గోనెసంచులు వెరిఫికేషన్, చేసి ధాన్యం కొనుగోలు పై రైతులతో మాట్లాడారు . కపిలేశ్వరపురం మండలంలో 15,762 ఎకరాల్లో వరి పంట సాగు చేశారన్నారు. అందులో భాగంగా 460 ఎకరాలు వరి కోతలు పూర్తయినట్లు మండల వ్యవసాయ అధికారి రమేష్ కుమార్ తెలిపారు. ప్రతి రైతు భరోసా కేంద్రం ద్వారా ధాన్యం నాణ్యత ప్రమాణాలు ఉన్న ధాన్యాన్ని రైతుల వద్ద నుంచి నేరుగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తారన్నారు. ధాన్యం మద్దతు ధర సాధారణ రకం క్వింటా రూ.2,183, గ్రేడ్ ఎ రకం క్వింటా ధర రూ.2,203గా నిర్ణయించారని అన్నారు. ఈ ధరకే రైతులు తమ ధాన్యాన్ని మద్దతు ధరకు అమ్ముకోవాలని రైతులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ కెవిఎన్.రమేష్ కుమార్, విఎఎ ఎం.చంద్రశేఖర్, పిఎసిఎస్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

జెడ్పి పాఠశాల ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి -అయినవిల్లి రూరల్

మండలంలోని ముక్తేశ్వరం జెడ్పి ఉన్నత పాఠశాలను శుక్రవారం డివిజనల్ ఉప విద్యాశాఖాధికారి గుబ్బల సూర్యప్రకాశరావు ఆకస్మికంగా తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ప్రశ్నా పత్రాలను, మార్కుల రిజిస్టర్లు మరియు ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ప్రమోషన్ జాబితాలను ఈనెల 23వ తేదీ లోపు తయారుచేసుకొని విద్యాశాఖ ఆమోదానికి పంపాలని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరానికి బడి ఈడు పిల్లల ప్రవేశం కోసం ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి ప్రభుత్వ పాఠశాలలో 100శాతం నమోదు సాధించాలని అన్నారు. తదుపరి మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిమ్మకాయల గణేశ్వర రావు, ఉపాధ్యాయులు ఆర్. భాస్కర రావు, జి.సాయి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోమ్ ఓటింగ్ నమోదుపై అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

మండల పరిషత్ కార్యాలయం లో హోమ్ ఓటింగ్ నమోదుపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ కె.డేనియల్ జోసెఫ్, చాగల్లు తహశీల్దార్ ఎం.సావిత్రి కొవ్వూరు నియోజకవర్గంలో హోం ఓటింగ్ కి నోడల్ అధికారిగా ఉన్నారు. రిటర్నింగ్ అధికారి మరియు సబ్ కలెక్టర్ ఆదేశం మేరకు చాగల్లు మండలంలోని సెక్టారల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, బిఎల్ఒలతో సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. హోమ్ ఓటింగ్ నమోదు పై అవగాహన కల్పించినట్లు ఎంపిడిఒ ఎస్.బుజ్జి తెలిపారు

ఆలయానికి రూ.1.25 లక్షల విరాళం

ప్రజాశక్తి-కడియం

కడియం గ్రామం రాజా వీధి కెనాల్ రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.ఒక లక్షా ఇరవై ఐదు వేలు విరాళంగా అందజేశారని ఆలయ కమిటీ చైర్మన్ దాసరి శేషగిరి తెలియజేశారు. శుక్రవారం వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహించారన్నారు.ఈ సందర్భంగా కడియం గ్రామానికి చెందిన బొమ్మిరెడ్డి వీర శంకర్ రావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించు కున్నారన్నారు. అనంతరం ఆయన సోదరుడు బొమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ.1,25000 విరాళం ఆలయ కమిటీకి అందజేసినట్లు శేష గిరి తెలియజేశారు. కమిటీ సభ్యులు బొమ్మి రెడ్డి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

పాశర్లపూడి లంకలో పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడి లంకగ్రామ పంచాయతీ వద్ద శుక్రవారం తాటిపాక విజయ క్లినికల్ లేబొరేటరీస్ ఆధ్వర్యంలో ఉచిత కిడ్నీ, షుగర్ రక్త మరియు బిపి పరీక్ష శిబిరాన్ని సర్పంచ్ తెలగారెడ్డి సూర్య ప్రకాశరావు ప్రారంభించారు ఈ శిబిరం లో వివిధ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు చెరుకూరి పార్వతి సత్తిబాబు, తాటిపాక శ్రీ విజయ లేబొరేటరీ డైరెక్టర్ దేశినిడి కిరణ్, చవటపల్లి వాసు మరియు స్థానికులు పాల్గొన్నారు

క్రైం వార్తలు

బాలికపై లైంగిక దాడి కేసులో వృద్ధునికి యావజ్జీవం

ప్రజాశక్తి-గోపాలపురం

ఆరేళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావడంతో కామాంధ వృద్ధునికి యావజ్జీవ కారాగారశిక్ష విధిస్తూ శుక్రవారం ఏలూరు పోక్సో కోర్టు స్పెషల్ జడ్జి ఎస్.ఉమా సునంద తీర్పు చెప్పారని కోర్టు ఇన్‌ఛార్జ్ స్పెషల్ పిపి డి.వి.రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో గోపాలపురం పెద్దగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి సంపతరావు అభం శుభం తెలియని ఆరేళ్ల చిన్నారికి పప్పులు ఇస్తానని చెప్పి ఇంట్లోకి తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడుతుండగా చిన్నారి కేకలతో స్థానికులు కాపాడి ఆమె తల్లికి అప్పగించారు. చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు అప్పటి గోపాలపురం ఎస్.ఐ లక్ష్మీనారాయణ, జంగారెడ్డిగూడెం సిఐ బాలరాజు కేసు దర్యాప్తు చేసి కోర్టులో ఛార్జీషీట్ ఫైల్ చేశారు. ఈ కేసులో ముద్దాయికి జీవిత కాలం జైలు శిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ బాధితురాలికి రూ.2,50,000 నష్ట పరిహారానికి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారని స్పెషల్ పిపి రామాంజనేయులు తెలిపారు.

ప్రమాదవశాత్తూ కార్మికుని మృతి

ప్రజాశక్తి-ఆత్రేయపురం

కొబ్బరి చెట్టు నరుకుతుండగా ప్రమాదవశాత్తూ మీద పడి దింపు కార్మికుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పేరవరం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన దానేలంక ఆనందరావు (55) దింపు కార్మికునిగా పని చేస్తున్నాడు. శుక్రవారం గ్రామానికి చెందిన నిమ్మలగడ్డ సుబ్బారావు పొలంలో కొబ్బరి చెట్టు నరుకుచుండగా, కొబ్బరి చెట్టు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభంపై పడి, ప్రమాదవశాత్తు మృతుని తలపై పడింది. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆనందరావు కుమార్తె దుర్గాదేవి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన ఎస్ఐ శ్రీనివాస్ మృతదేహానికి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

ప్రజాశక్తి -గోపాలపురం

ఇంటిలో గ్యాస్ లీకై మంటల్లో తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది. గురువారం మండలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన నామాల నిర్మల వంట చేస్తుండగా గ్యాస్ సిలిండర్‌కు ఉన్న పైపు లీకవడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. మంటల్లో చిక్కుకున్న తల్లిని కాపాడటానికి కుమార్తె కళ్యాణి, కుమారుడు కార్తీక్ ప్రయత్నించడంతో వారు కూడా మంటల్లో చిక్కుకుని గాయాలకు గురి అయ్యారు. వీరి ముగ్గురిని గోపాలపురం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించగా తల్లి నిర్మల శరీరం 80 శాతం వరకూ కాలిపోవడంతో ఆమెను మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరం తరలించారు. ఆమె వైద్యం పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం తెల్లవారుజామున మతి చెందిందని బంధువులు తెలిపారు.

మంత్రి వనిత నామినేషన్‌లో అపశృతి రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

వైసిపి గోపాలపురం నియోజకవర్గ అభ్యర్థి తానేటి వనిత నామినేషన్ కార్యక్రమంలో శుక్రవారం అపశతి చోటు చేసుకుంది. రెండు చోట్ల రోడ్డు ప్రమాదానికి గురై నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలంలోని కురుకూరు గ్రామానికి చెందిన పల్లపు అబ్బులు ర్యాలీలో పాల్గొనేందుకు వచ్చి ఎర్రగూడెం-కృష్ణపాలెం పరిధిలో రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలు కావడంతో దేవరపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ర్యాలీకి తీసుకువెళ్లిన నాయకులు కనీసం పట్టించుకోలేదని, సమయానికి అంబులెన్స్ కూడా అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామని కుటుంబసభ్యులు ఆవేదన చెందారు. నల్లజర్లకు చెందిన కలపాల గణేష్, గున్నూరి పండు, కలపాల సాగర్ ముగ్గురు బైకుపై తానేటి వనిత నామినేషన్ల ర్యాలీలో పాల్గొని కార్యక్రమం తిరిగి వెళుతుండగా వీరవల్లి టోల్‌గేట్ సమీపంలో డివైడర్‌ను ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కావడంతో గోపాలపురం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

పొన్నాడ నామినేషన్‌కు తరలిన మత్స్యకారులు

ప్రజాశక్తి- తాళ్లరేవు

ముమ్మిడివరంలో పొన్నాడ సతీష్ కుమార్ నామినేషన్ వేసిన సందర్భంగా శుక్రవారం తాళ్లరేవు మండలం నుంచి అధిక స్థాయిలో మత్స్యకారులు తరలి వెళ్లారు. వైసిపి నాయకులు, పలు గ్రామాల నుంచి ఇతర వర్గాల ప్రజలను ఆటోలు, బైకులపై తరలించారు.

తాళ్లరేవు నుంచి తరలి వెళుతున్న మత్స్యకారులు

పోలింగ్ శాతం పెంచడమే 'స్వీప్' లక్ష్యం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించడం ద్వారా పోలింగ్ శాతం పెంచడమే స్వీప్ లక్ష్యమని మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ (ఎంసిసి) కన్వీనర్, ఎంపిడిఒ జి.ఉషారాణి అన్నారు. శుక్రవారం చినబ్రహ్మదేవంలో ఆమె ఆధ్వర్యంలో ఓటర్లకు ఓటు వేసే విధానం, ఓటింగ్ యంత్రాల పనితీరుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సగటున 79.77 శాతం, జాతీయస్థాయి పార్లమెంట్ ఎన్నికల్లో సగటున 69 శాతం పోలింగ్ నమోదయ్యిందన్నారు. ఈ ఎన్నికల్లో 83 శాతం పైగా పోలింగ్ నమోదవడానికి ఓటర్లలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. చౌదరి, శర్మ, పాల్గొన్నారు.

యానాంలో పోలింగ్ ప్రశాంతం

(మొదటి పేజీ నుంచి)

పోలింగ్ నమోదు అయ్యింది. పోలింగ్ ముగిసే సమయం 6 గంటలకు 75.79 శాతం పోలింగ్ నమోదు అయింది. యానాం అసెంబ్లీ నియోజకవర్గంలో 39 వేల 408 మంది ఓటర్ల ఉండగా 29 వేల 868 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. యానాం అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ ఆర్.మునిస్వామి పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. ఆయా బూత్‌ల వద్ద ఎస్‌పి రాజశేఖరన్ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ జరగడంతో ఎన్నికల అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

బూత్ వద్ద స్పృహ తప్పిన మహిళ

పుదుచ్చేరి ఏకైక లోక్‌సభ స్థానానికి శుక్రవారం పోలింగ్ జరుగుతుండడంతో ఒక మహిళ గిరియంపేట పోలింగ్ బూత్ వద్ద లైన్‌లో నిల్చుని స్పృహ తప్పి పడిపోయింది. ఎలక్షన్ ఏజెంట్‌గా బూత్ పర్యవేక్షణలో ఉన్న ఎన్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ చూసి వెంటనే తన కారులో హెల్త్ సెంటర్‌కు తరలించి ప్రథమ చికిత్స అందించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో సరైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.

రెండో రోజు నామినేషన్లు నిల్

పిఠాపురం : పిఠాపురం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం రెండో రోజు నామినేషన్లు ఎవరూ దాఖలు చేయలేదని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వివరాలను నోటీస్ బోర్డులో ప్రదర్శించామని నామినేషన్ పత్రాల దాఖల్లో ఎవరికైనా సందేహాలు ఉంటే ఎంపిడిఒ కార్యాలయంలో ఉన్న హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలన్నారు.

వాలంటీర్ల రాజీనామాలు

యు.కొత్తపల్లి : మండలంలో పలువురు వాలంటీర్లు రాజీనామా చేసినట్లు ఎంపిడిఒ నారాయణరావు తెలిపారు. మొత్తం 60 మంది రాజీనామా చేసినట్లు తెలిపారు.

ఎస్‌ఎఫ్‌ఐ మోడల్ సెట్‌కు విశేష స్పందన

ప్రజాశక్తి-కాకినాడ

ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మోడల్ ఆన్‌లైన్ ఇఎపిసెట్ పరీక్షకు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం ప్రభుత్వం నిర్వహించే పరీక్షకు ముందుగానే విద్యార్థులకు ఆన్‌లైన్ పరీక్షపై అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న మోడల్ పరీక్షకు కాకినాడ జిల్లాలో విశేష స్పందన వచ్చిందన్నారు. మొదటిరోజు సుమారు 300 మంది విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఉదయం, మధ్యాహ్నం ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాలల్లో ఈ పరీక్షను విద్యార్థులు ఉపయోగించుకున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంజనీరింగ్, ఫార్మసీ వంటి కోర్సుల్లో జాయిన్ అవ్వడం కోసం ప్రభుత్వం నిర్వహించే ప్రవేశ పరీక్షకు ముందుగానే అవగాహన తీసుకురావడం కోసం ఎస్ఎఫ్ఐ కృషి చేస్తోందన్నారు. ప్రతిష్టాత్మక ఇఎపిసెట్ (ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్)కి పూర్వగామి అయిన మోడల్ ఇఎపిసెట్ పరీక్ష జరిగిందన్నారు. ఏపి స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ తరఫున జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియుకె) నిర్వహిస్తోందన్నారు. మోడల్ ఇఎపిసెట్ పరీక్ష నిజమైన ఇఎపిసెట్ పరీక్ష కోసం విద్యార్థుల సంసిద్ధతను అంచనా వేయడానికి లక్ష్యంగా పెట్టుకుందన్నారు. పరీక్ష గణితం, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రంలోని అంశాలను కవర్ చేస్తుందన్నారు. బహుళ-ఎంపిక ప్రశ్న ఆకతిలో నిర్వహిస్తామన్నారు. మోడల్ ఇఎపిసెట్ పరీక్ష విద్యార్థుల జ్ఞానాన్ని అంచనా వేయడానికి, మెరుగుదల కోసం ప్రాంతాలను గుర్తించడానికి, వారి ప్రిపరేషన్ వ్యూహాన్ని చక్కగా మార్చడానికి ఒక అద్భుతమైన అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి వాసుదేవ్, నాయకులు విశాల్, రోహిత్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ మోడల్ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

హెరిటేజ్ డేలో పాల్గొన్న విద్యార్థినులు

ఆదిత్య బిజినెస్ స్కూల్లో 'వరల్డ్ హెరిటేజ్ డే'

ప్రజాశక్తి-గండేపల్లి

'వరల్డ్ హెరిటేజ్ డే' సందర్భంగా ఆదిత్య గ్లోబల్ బిజినెస్ స్కూల్లో శుక్రవారం క్విజ్ పోటీలు నిర్వహించారు. దీనిలో ఎంబిఎ, బిబిఎ, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ ఎన్.సుగుణ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భావితరాలకు మంచి పౌరులు కావాలని, దానికి మంచి క్రమశిక్షణ అవసరమని తెలిపారు. అనంతరం విజేతలకు ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ కుమార్ బహుమతి ప్రదానం చేశారు. పాల్గొన్న విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ఇచ్చారు. ఇందులో వైస్ ప్రిన్సిపల్ విజయ భార్గవి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

In the Court of the Deputy Registrar of Chits/ Arbitrator, Kakinada

AACF No. 124 of 2023

Between:
M/s. Sri Suryachandra Chits (P) Ltd., Regd. Office 1-4-116A/1, Main Road, Pithapuram, reptd. by Foreman Cum Director L.V.Dora ...*Disputant*

AND

Yanamala Naga Satyanarayana and Others ...*Opponents*

Opp. No-4: Varadhi Vishnu Priya, D/o. Ramana, W/o. Pampanaboina Durga prasad, age 39 yrs, SGT, M.P.P. School, Kavalapadu, Tuni Mandal.

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 5,97,538/-లు** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 4వ అపోనెంట్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 26-04-2024వ తేదీకి వాయిదా అయి వున్నది. పై నెంబరు డిస్ప్యూట్‌లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆరోజున అనగా **ది. 26-04-2024 ఉదయం 11.00 గంటలకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని హాజరు కావలెను. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

By Ordered of
Deputy Registrar of Chits KAKINADA

మహారాజశ్రీ కొవ్వూరు 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మరియు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వారి కోర్టు

O.S. No.186 /2023

Between:
Canara Bank, Yadavole, represented by its Branch Manager ...*Plaintiff*

AND

Sri Tummala Nageswara Rao, S/o. Surya Rao, Aged 42 years, Hindu Male, Cultivation Yadavole Village, Devarapalli Mandalam, KPJC. ...*Defendant*

ప్రకటన

ఈ నెంబర్ దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు దావా సమనులు పంపించినను తీసుకొనక తిరస్కరించుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం Substitute Service ద్వారా వాయిదా ది. 02-05-2024 తేదీన అని తెలియ జేయడమైనది. **ది. 02-05-2024 తేదీన ఉదయం 10-30 ని॥లకు** మీరు గాని, మీ తరపు Advocate గారి తరపున హాజరై ఆక్షేపణలు తెలియచేసుకొనవలెను. అలా హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడమైనది.

V.S.R.S.KUMAR, Advocate
Kovvur, Cell: 9491140446

కోర్టు నోటీసు
మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
I.A.No.966/2023 in O.S.No: 428/2018

బిట్వీన్:
పేరం హరిబాబు వగైరాలు .....పిటీషనర్లు/వాదులు
ఎదిరి
యద్దనపూడి గంగాభవాని
@ నమ్మిగంగాభవాని వగైరాలు
..... రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
R-5: గింజుపల్లి కిషోర్, తండ్రి.సాంబయ్య, నివాసము. ఫ్లాట్ నెం.జి-2, వెంకట సాయి ఎన్‌క్లేవ్, చౌడేశ్వర నగర్, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
(ప్రపోజ్డ్ పార్టీ)

పై నెంబరు దావాలోని ఐ.ఏ.నెం.966/2023 యల్.ఆర్.పిటీషనులో 5వ రెస్పాండెంటు (ప్రపోజ్డ్ పార్టీ) అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియ పరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది: 29-04-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచు కొనవలయును. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని తెలియపరచట మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 29-04-2024

A.SRINIVAS MURTHY,
పిటీషనరు/వాది తరపు అడ్వకేట్, 2వ లైను కృష్ణనగర్,గుంటూరు.సెల్ నెం: 8019326548

In the Court of the Principal Junior Civil Judge, Kakinada

O.S. No. 389/2023

Between:
State Bank of India Retail Assets, Small & Medium Enterprises Center, Kakinada, represented by its Authorized signatory, Visamsetty Rajasekhar. ...*Plaintiff*

AND

1. M/s. Affinity Store, Rep. by its Proprietor Simhadadi Sai Srinivas
2. Simhadadi Sai Srinivas ...*Defendants*

To:
D-1: M/s. Affinity Store, Rep. by its Proprietor, Simhadadi Sai Srinivas, S/o Simhadadi Murali Shankar Rao, aged 24 years, Door No. 4-413/7, Road No.1, FCI Colony, Ramanayyapeta, Kakinada Rural Mandal, Kakinada.

D-2: Simhadadi Sai Srinivas, S/o. Simhadadi Murali Shankar Rao, Hindu, aged 24 years, Proprietor of Affinity Store, D.No. 12-250, Road No.1, FCI Colony, Ramanayyapeta, Kakinada Rural Mandal, Kakinada.

పై నెంబరు దావాలో 1వ మరియు 2వ ప్రతివాదులు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను మీరు తీసుకొనక తప్పించుకొనుచు కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది. **06-05-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, Kakinada
Cell: 9866211196

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - తాళ్లరేవు

సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు కాకినాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌య జి.ప్రసాద్ తెలిపారు. తాళ్లరేవు మండలంలో 33/11 తాళ్లరేవు సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ నిమిత్తం పి.మల్లవరం, జార్జిపేట, పోలేకుర్రు, గాడిమొగ, కోరంగి, తాళ్లరేవు పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాలకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

నేడు టిడిపి, జనసేన సమావేశం

ప్రజాశక్తి-పిఠాపురం

యు.కొత్తపల్లిలోని సురక్ష కళ్యాణ మండపంలో శనివారం టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్టు మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎన్.వర్మ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక రాజు గారి కోటలో ఉన్న టిడిపి కార్యాలయంలో టిడిపి సమన్వయ కమిటీ సమావేశం వర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష కళ్యాణ మండపంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఉంటునదన్నారు. అనంతరం 18 మందితో ఎన్నికలు కమిటీని నియమించారు. కమిటీ కన్వీనర్ కొండేపూడి సూర్యప్రకాష్, మరో 17 మందిని సభ్యులుగా నియమించారు. రాబోయే ఎన్నికల్లో పవన్ గెలుపే లక్ష్యంగా ఈ కమిటీ పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యాత్రికులకు అన్నదానం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని రాజులు బాబు ఆశ్రమం వద్ద శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకుని మూడు రోజులుగా అన్నదానం నిర్వహిస్తున్నారు. రోజూ వందలాది మంది యాత్రికులు అన్నదానం స్వీకరించినట్లు నిర్వాహకులు తెలిపారు.

పోటీల్లో పాల్గొన్న ఆదిత్య విద్యార్థులు

ఆదిత్యలో మెగా ఐడియా థాన్ 'ఇన్నోవిక్స్' పోటీలు

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీలో మెగా ఐడియా థాన్ ఇన్నోవిక్స్ కాంపిటేషన్ పోటీలు 18, 19వ తేదీల్లో నిర్వహించారు. విద్యార్థుల్లోని ఆలోచనాత్మక మనస్థితి పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు పెద్ద ఎత్తున ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ ఐడియా థాన్ వల్ల విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు. తర్వాత జడ్జి అత్యధిక స్థాయిలో ఉన్న ఐడియా ఆధారంగా బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం వల్ల విద్యార్థులు ఈ రకమైన ఐడియా థాన్‌లో పాల్గొని, తమ ఆలోచన నుంచి ప్రయాణించడానికి చెప్పే అనుభవం పొందుతారు. వాస్తవ జీవితంలో అనేక సమస్యలు జడ్జి యొక్క మార్గదర్శకంతో పరిష్కారం చేయడం, రియల్ లైఫ్ ప్రాబ్లమ్స్ గురించి అవగాహన పొందడం వల్ల విద్యార్థులు తమ ఆలోచనను వాస్తవ జీవితంలో కార్యాచరణలోకి తీసుకురావడానికి దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ ఎకడమిక్ డాక్టర్ రమాశ్రీ, డీన్ కెరీర్ డెవలప్‌మెంట్ డాక్టర్ జెడి.వెంకటేష్, విభాగాధిపతి డాక్టర్ ఎం.వెంకటేష్, కో ఆర్డినేటర్ జి.శివ శంకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పలుచోట్ల అభ్యర్థుల విస్తృత ప్రచారం

సామర్లకోటలో చినరాజప్ప ప్రచారం

పలు పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో శుక్రావరం విస్తృతంగా ప్రచారం చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

తాళ్లరేవు మండలం సుంకరపాలెం, లచ్చిపాలెం, ఉప్పంగల పంచాయతీలలో టిడిపి ఎంఎల్‌ఎ దాట్ల సుబ్బరాజు శుక్రవారం విస్తత ప్రచారం నిర్వహించారు. సుంకరపాలెం గ్రామంలో మెయిన్ రోడ్ వద్ద ఉన్న శివాలయం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభించి, లచ్చిపాలెం, ఉప్పంగల పంచాయతీలలో రోడ్‌షో ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మోపూరి వెంకటేశ్వరరావు, రోళ్ల చక్రవర్తి, మాజీ జెడ్‌పిటిసి పొన్నమండ రామలక్ష్మి, మాజీ ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి, లక్ష్మణరావు, వాడ్రేవు వీరబాబు, ధూళిపూడి బాబీ, నిమ్మకాయల మూర్తి, శ్రీను, వెంటపల్లి ఉమామహేశ్వరి, బొక్కా రుక్మిణి, వేణుగోపాల్, మోపూరి శ్రీనివాస్, పిల్లి సత్తిబాబు, చీకట్ల నాగేశ్వరరావు, వేగేశ్న భాస్కరరాజు, సుంకర పాలెం, చింతా కులవారిపేట, లచ్చి పాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు మహిళలు, వీర మహిళలు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మిడివరంలో సుబ్బరాజు ప్రచారం

యు.కొత్తపల్లిలో జనసేన నాయకుల ప్రచారం

రౌతులపూడి ప్రతిపాడు నియోజకవర్గ కూటమి అభ్యర్థి వరుపుల సత్య ప్రభకు మద్దతుగా ఆమె కుమార్తె సత్య మాధురి మండల కేంద్రమైన రైతులపూడిలో ప్రచారం చేపట్టారు. తన తల్లి సత్య ప్రభకు రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని కోరారు. టిడిపి అధినేత చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పైల సాంబశివరావు, మాజీ ఎంపీపీ భాస్కర్ బాబు, ఎర్ర వరహాలు దొర పాల్గొన్నారు

యు.కొత్తపల్లి మూలపేటలో జనసేన నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. పిఠాపురం నియోజవర్గంలో పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న సందర్భంలో ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందించాలని ఓటర్లను అభ్యర్థించారు. కాకినాడ ఎంపీగా తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ గెలిపించాలని కోరారు. నియోజకవర్గం అభివద్ధి చెందాలంటే పవన్ గెలుపొందాలని చెప్పారు. ఎన్‌డిఎ కూటమి అధికారం చేపట్టడం తథ్యమన్నారు. రాష్ట్రం ఇప్పటికే వెనకబడిందని, అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఏడిద పెద్దతల్లి, వాద్ర ధనబాబు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, మత్స అప్పాజీ, సాన నాగు, మారిశెట్టి సత్తిబాబు, మామిడి మల్లిబాబు చింతలపూడి రమణ, బోడపాటి మోహన్ పాల్గొన్నారు.

సామర్లకోట సూపర్‌సిక్స్ పథకాల ద్వారా రాష్ట్రంలో పేదలకు మేలు చేకూరుతుందని పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పట్టణ పరిధి లోని 31వ వార్డులో కూటమి ఎన్నికల ప్రచారాన్ని చినరాజప్ప నిర్వహించారు. చినరాజప్పకు వార్డులో ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న దుష్ట పాలనను అంతమొందించి ప్రజలకు మెరుగైన పాలనను టీడీపీ-జనసేన-బిజెపిలతోనే సాధ్యమన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కూటమిని చూసి సీఎం జగన్‌రెడ్డి భయపడుతున్నారన్నారు. టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబుతోనే అభివద్ధి సాధ్యపడుతుందని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పెద్దాపురం నియోజవర్గ కన్వీనర్ వెంకట రమణ, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, పార్టీ అధ్యక్షుడు అడబాల కుమార స్వామి, నాయకులు బడుగు శ్రీకాంత్, కంటే జగదీశ్, బలుసు వాసు, క్లస్టర్ ఇన్‌ఛార్జీలు, యూనిట్ ఇన్‌ఛార్జీలు, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

నవోదయలో ప్రేరణ ఉత్సవ ఎంపికలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జాతీయ స్థాయిలో జరిగే ప్రేరణ ఉత్సవంలో పాల్గొనే ఎంపిక కోసం శుక్రవారం స్థానిక నవోదయ విద్యాలయలో ఉత్సవ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా సమగ్ర శిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఎం.వి.రామారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన విద్యా విధానం-2020 ఒక మైలు రాయి అన్నారు. కాకినాడ జిల్లా నుండి 200 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. వీరిలో ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఈ విద్యార్థులను తీసుకుని ఆయా పాఠశాలలకు చెందిన 100 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారన్నారు. వీరికి 'వికసిత భారత్ మై విజన్ ఆఫ్ ఇండియా నేను ఎందుకు ప్రేరణ ప్రోగ్రాంకు ఎంపిక అవ్వాలనుకుంటున్నాను అనే అంశాలపై చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారన్నారు. నవోదయ ప్రిన్సిపల్ ఆర్.కమలం మాట్లాడుతూ ఈ పోటీల్లో ప్రత్యేక విభాగం నుంచి 15 మంది చొప్పున 30 మందిని ఎంపిక చేసి వారికి వ్యక్తిగత ఇంటర్వ్యూ, క్విజ్ కాంపిటేషన్ నిర్వహించి ఇద్దరు విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 20న కోనసీమ జిల్లా విద్యార్థులకు ఎంపిక పరీక్ష జరుగుతుందన్నారు. ప్రతి జిల్లా నుండి ఇద్దరు విద్యార్థుల చొప్పున పది జిల్లాల నుండి ఎంపికైన 20 మంది విద్యార్థులు, వారితోపాటు 10 మంది ఉపాధ్యాయులు గుజరాత్‌లోని వాద్‌నగర్ గ్రామంలో ఉన్న పురాతన పాఠశాలలో జరిగే ప్రేరణ ప్రోగ్రాంలో ఈ విద్యార్థులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె.రామకృష్ణయ్య, ఆంగ్ల ఉపాధ్యాయుడు, సనపల సత్యనారాయణ, హిస్టరీ ఉపాధ్యాయుడు బి.జగన్ మోహనరావు, గురుగుబెల్లి పాపారావు, కెమిస్ట్రీ అధ్యాపకులు సుధీర్ కుమార్, డి.చక్రవర్తి, వి.ప్రేమలత, ఎం.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను ప్రారంభిస్తున్న మానిటరింగ్ ఆఫీసర్

వేమగిరి తోటలో పారిశుధ్యం అధ్వానం

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి గ్రామం, వేమగిరి తోట ప్రాంతంలో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది. డ్రెయిన్లు పూడుకుపోయి, వ్యర్థాలు పేరుకుపోయి కంపుగొడుతున్నాయి. పలువీధుల్లో అనేక చోట్ల చెత్త పేరుకుపోయింది. చెత్తకుప్పల్లో పందులు సంచారంతో అపారశుధ్యం విలయతాండవం చేస్తుంది. ఇదే ప్రాంతంలో గుత్తుల వెంకటస్వామి కాలనీ వాసుల పరిస్థితి మరీ దారుణంగా ఉంది. కొన్నేళ్లుగా పారిశుధ్యం సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఈ కాలనీ వాసులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో డ్రైన్లు పూడుకుపోవడంతో దుర్గంధభరితంగా తయారయ్యాయని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగు నీరు పారట్లేదన్నారు. మురుగు నీరు నిల్వవుండేందుకు సంప్ ఏర్పాటు చేసినా అవుట్ లెట్ లేని కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు చెబుతున్నారు. ఈ సంపు కూడా నివాసాల చెంతన వుండటంతో పగలు ఈగలు, రాత్రిళ్లు దోమలతో కంటిమీద కునుకులేకుండా అవస్థలు పడుతున్నామని తెలియజేస్తున్నారు. పారిశుధ్య లేమి కారణంగా సీజనల్ వ్యాధులు సంభవించే రోజుల్లో ముందుగానే వ్యాధుల బారిన పడి ఆర్థికంగా, ఆరోగ్య పరంగా సతమత మవుతున్నామని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం ఉండటం లేదని తెలిపారు. రాజమహేంద్రవరం వరంలో విలీనం కావడం, స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో పారిశుధ్య పనులు జరగట్లేదని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. అలాగే మురుగు నీరు పోయేలా శాశ్వత పరిష్కారం చూపాలంటున్నారు.

పూడుకుపోయిన డ్రెయినేజీ

నిలిచిపోయిన మురుగునీరు

అభ్యర్థులు ఎన్నికల నియమావళి పాటించాలి

జిలాఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

ప్రజాశక్తి-అమలాపురం

ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎన్నికల కమిషన్ నియమావళి నిబంధనలను తప్పనిసరిగా పాటిం చాల్సి ఉంటుందని ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు ఈ దిగువ తెలిపిన అర్హతలు ఉండాలని ఆయన వెల్లడించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి తప్పనిసరిగా భారత దేశ పౌరుడు అయి ఉండాలన్నారు. నామి నేషన్ దాఖలు చేసే సమ యానికి 25 ఏళ్ళు పూర్తయి ఉండాలన్నారు. రాష్ట్రంలో ఏదైనా ఓ నియోజకవర్గంలో ఓటరుగా నమోదై ఉండాలన్నారు. పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థులైతే ఒక ఓటరు బలపరచాలని, గుర్తింపు పొందని రాజకీయ పార్టీలు, స్వతంత్రంగా పోటీ చేసే అభ్య ర్థులను 10 మంది ఓటర్లు బలపర్చాలన్నారు. బలపరిచే వారు అదే నియోజక వర్గానికి చెందిన ఓటర్లు అయి ఉండాలన్నారు. ఎంఎల్ఏగా పోటీ చేసేందుకు సాధారణ కేటగిరీ అభ్యర్థులు రూ.10 వేలు, ఎస్సి, ఎస్టి అభ్యర్థులు రూ.5 వేలు డిపాజిట్ చెల్లించాలన్నారు. పార్లమెంట్ సభ్యునిగా పోటీ చేసేందుకు సాధారణ కేటగిరీ అభ్యర్థులు రూ.25 వేలు, ఎస్సి ఎస్టి అభ్యర్థులు రూ.12,500 డిపాజిట్ చెల్లించాలన్నారు. నామినేషన్ దాఖలు చేయడానికి 48 గంటలకు ముందు అభ్యర్థులు తప్పనిసరిగా తమ పేరిట ఏదైనా గుర్తింపు పొం దిన బ్యాంకులో ఖాతా తెరవాల న్నారు. ఆ ఖాతా ద్వారానే తమ ఎన్నికల ప్రచారానికీ, ఇతర అవస రాలకు వెచ్చించిన సొమ్ములకు సంబంధించిన లావాదేవీలు నిర్వ హించాలన్నారు. ఖాతా పుస్తకం ప్రతిని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఇవ్వాలన్నారు. నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల రిటర్నిం గ్ అధికారికి నోటరీతో కూడిన అఫిడవిట్ సమర్పించాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఉండాల్సిన అర్హతలపై ఎన్నికల కమిషన్ దిశా నిర్దేశం చేసిందన్నారు. అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు సువిధ యాప్ను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

సాధారణ , వ్యయ పరిశీలకుల నియామకం

జిల్లాలో పార్లమెంట్ అసెంబ్లీ సాధారణ ఎన్నికల నిర్వహణ తీరును పర్య వేక్షించేందుకు ఇద్దరు సాధారణ పరిశీలకులు, ముగ్గురు వ్యయ పరిశీలకులను ఎన్నికల సంఘం నియ మించిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరిలో రాజేశ్వర్ గోయల్ సాధారణ పరిశీలకులుగాను, ప్రదీప్ కుమార్ సాధారణ పరిశీలకులు గాను ఉమేష్ కుమార్ పార్లమెంట్ స్థానానికి వ్యయ పరిశీలకులు గాను నియమించారన్నారు. రాహుల్ దిగంరా ఐ ఆర్ ఎస్, సుమిత్ దాస్ గుప్తా ఐఆర్ఎస్ లను ఏడు అసెంబ్లీ స్థానాలకు వ్యయ పరిశీలకులుగా ఎన్నిక ల సంఘం నియమించిందన్నారు.

జిల్లాల్లో 563 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు

జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో 1,644 పోలింగ్ కేంద్రాలు ఉండగా వీటిలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు 563 వరకు ఉన్నాయని, అదేవిధంగా 1000 మంది ఓటర్లు పైబడిన పోలింగ్ కేంద్రాలు 663 వరకు ఉన్నాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. వీటిలో 563 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య1000 మంది దాటిన పోలింగ్ కేంద్రాలు 428 వెరసి 991 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చిత్రీకరణకు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

జయంతి రావు సేవలు ఆదర్శనీయం

ప్రజాశకి-ఉప్పలగుప్తం

అంబేద్కర్ మెమోరియల్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రేవు జయంతిరావు సేవలు ఆదర్శనీయమని దళిత ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ జంగా బాబురావు అన్నారు. ఎస్.యానాంకు చెందిన జయంతిరావు 4వ వర్ధంతిని శుక్రవారం ఆ గ్రామం లో నిర్వహించారు. దళిత ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి ఇసుకపట్ల రఘుబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జయంతిరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పిడిఎస్యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు, మాల మహానాడు నాయకులు గెద్దాడ బుద్ధరాజు, ముత్తాబత్తుల శ్రీను, దళిత సేన అధ్యక్షులు మెండు డేవిడ్ అంబేద్కర్, గిడ్ల శ్యామ్, కొండెపూడి రవి తదితరులు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-మామిడికుదురు

మామిడికుదురు గ్రామ పంచాయతీ వద్ద నగరం పి హెచ్సి వైద్యాధికారి కె జె.ప్రశాంత్ ఆధ్వర్యంలో శు క్రవారం ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ అనూష, నిఖిత సుమారు 150మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందు లు అందజేశారు. వేసవి నేపథ్యం లో వడ దెబ్బ తగల కుండా తీసుకోవలిచిన జాగ్రత్త లు పై అవగాహన కలిపించారు

ముగిసిన భావజాల వారోత్సవాలు

ప్రజాశక్తి-ఐ.పోలవరం

ఈనెల 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు నిర్వహించిన పూలే అంబేద్కర్ భావజాల వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. ప్రజ్ఞాసాహితీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఈ వారం రోజుల్లో సుమారు 30 మంది ప్రసంగించారని, 400 మంది విద్యార్థులు పాల్గొన్నారని నిర్వాహకులు తెలిపారు. ప్రజ్ఞా సాహితీ వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు సారథ్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. వేసవి విజ్ఞాన సంబరాలుగా జరుపుకున్న ఈ కార్యక్రమాలు స్ఫూర్తినిస్తున్నాయని ముగింపు సభలో వక్తలు తెలిపారు అనంతరం బహు మతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎవి.రత్నం, ప్రతి సత్తిబాబు, ఎఎస్ ఎస్ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీనియర్లను కాంగ్రెస్ పార్టీ గుర్తించకపోవడం శోచనీయం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జెండా మోస్తు పార్టీని బతికిస్తున్న సీనియర్లను కాంగ్రెస్ పార్టీ గుర్తించకపోవడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సత్తి బాపూజీ అన్నారు. శుక్రవారం అమలాపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాపూజీ మాట్లాడుతూ ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు టిక్కెట్టుకు దరఖాస్తు చేశానన్నారు. కాగా తనను కాదని పార్టీలోకి వలస వచ్చిన వ్యకికి టిక్కెట్ ఖరారు చేసారని, ఈ విధంగా చేయడానికి డిసిసి అధ్యక్షుడు కామన ప్రభాకర రావు కారణమని ఆరోపించారు. గిడుగు రుద్రరాజు, జంగా గౌతమ్, సుంకరి పద్మశ్రీ కలసి సీనియర్లకు అన్యాయం చేశారన్నారు. తనను కాంగ్రెస్ కార్యకర్త కాదని షర్మిలకు చెప్పారన్నారు. అమలాపురం పార్లమెంట్ లో గల అసెంబ్లీ నియోజకవర్గం లో ఆభ్యర్థులను మార్చి సీనియర్ లకు అవకాశం ఇస్తే కాంగ్రెస్ రాష్ట్రంలో తిరిగి పుంజుకుంటుందన్నారు.

ఘనంగా వెంకన్న కల్యాణోత్సవం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

వెంకన్నకల్యాణాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

వాడపల్లి వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శు క్రవారం ఘనంగా నిర్వ హిం చారు. స్వామి వారికి వేకువుజమని మేలుకొలుపు గౌతమి గోదావరి నది జల సంగ్రహణ విశేష అర్చన తదితరు కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారికి ఎదుర్కోలు ఉత్సవం, రథోత్సవం జరిగాయి రాత్రి 7 గంటలకు స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా కళ్యాణ మండపానికి తీసుకెళ్లారు పండితులు ఖండవల్లి ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో అర్చకులు కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ సం యుక్త అధికారి విజయరాజు, జిల్లా అధికారి నాగమల్లేశ్వరరావు ఆలయ డిసి భూపతి రజు కిషోర్ కుమార్ స్వామి వారికి ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించారు. లక్షలాది యాత్రికులు పాల్గొన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా రావులపాలెం సిఐ రామ్ కుమార్, స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

అడవిని తలపిస్తున్న టిడ్కో అపార్ట్‌మెంట్లు

ప్రజాశక్తి- మండపేట

టిడ్కో సముదాయంలో తుప్పలను పరిశీలిస్తున్న ఎంఎల్ఎ వేగుళ్ల

మండపేట టిడ్కో అపార్ట్మెంట్ల వద్ద తుప్పలు పెరిగిపోయి మారేడుమిల్లి అడవిని తలపి స్తోందని ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వ రరావు ఆరోపించారు. తుప్పలు పెరిగిపోయి పాములు విపరీతంగా సంచరిస్తున్నాయని ప్రజలు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ఇక్కడ జీవనం సాగిస్తున్నారని అన్నారు. మండపేట గొల్లపుంత టిట్కో అపార్ట్మెంట్ లను శు క్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి మహిళలు తమ సమస్యలను ఎంఎల్ఏకు వివరించారు. అనంతరం ఎంఎల్ఎ మీడియాతో మాట్లాడుతూ ఎంఎల్సి తోట త్రిమూర్తులు ఇక్కడ అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు. ఇక్కడి సమస్యలపై తోట సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఇక్కడి సమస్యలపై చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఆందోళన చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ చుండ్రు శ్రీ వర ప్రకాష్, టిడిపి నాయకులు కొవ్వాడ అప్పన్న బాబు తదితర్లు పాల్గొన్నారు.

24 నుంచి భీమేశ్వరాలయం మూసివేత

యథావిధిగా ఆర్జిత సేవలు: ఇఒ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మాట్లాడుతున్న ఇఒ తారకేశ్వరరావు

భీమేశ్వర ఆలయాన్ని ఈనెల 24 నుంచి జూన్ 30 వరకు జీర్ణర్ధరణ పనుల నిమి త్తం మూసివేస్తున్నట్లు ఇఒ పితాని తారకేశ్వ రరావు శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కేంద్ర పురావస్తు శాఖ ఆధ్వర్యంలో స్వామివారి శివలింగం జీర్ణోదరణ పనులను పూర్తి చేస్తారని దీనికోసం స్వామివారి అమ్మవారి ఆలయాలు మూసివేసి అభివృద్ధి పనులు, నిపుణులు చేత నిర్వహిస్తారని అన్నారు. అయితే ఈ పనుల్లో భాగంగా స్వామివారికి జరిగే ఆర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన వివరించారు. ఈ విషాయన్ని భక్తులు గమనించాలన్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు జుత్తుగ శ్రీకాంత్, ఖిల్లేపల్లి రమేష్, ఎం.రఘు నందన్ శర్మ, విశ్వనాథ శర్మ, జుత్తుగా వెంకట సుబ్రహ్మణ్య శర్మ, తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

'నారాయణ'లో గ్రాడ్యుయేషన్ డే

ప్రజాశక్తి-మండపేట

పట్టణం లోని నారాయణ ఇ టెక్నో స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు ప్రిన్సిపల్ ఎన్. శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో ఎజిఎంఎన్. శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బిక్కిన పద్మ ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రాడ్యుయేషన్ డే ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. పిహెచ్ డి లాంటి ఉన్నత చదువులు పూర్తిచేసిన వారికి ఇచ్చే గౌరవ డాక్టరేట్ లాంటి తరహాలో యూకేజీ, ఐదవ తరగతి విద్యార్థులకు ఇటు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పిల్లలకు గొప్ప అనుభూతి ఇస్తుంద న్నారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్స్, మెమెంటోలు అందజేశారు. కార్యక్రమం లోజోనల్ అకాడమిక్ కోఆర్డినేటర్ గోపి, నవీన్, హరిత, ఎఒ రామలక్ష్మి, వైస్ ప్రిన్సిపల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొనిపిల్లలతో గ్రాడ్యుయేషన్ డే ప్రతిజ్ఞ చేయించారు.

గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లతో విద్యార్థులు

అవగాహన కల్పిస్తున్న కొండబాబు తదితరులు

అగ్ని ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు పాటించాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అగ్ని ప్రమాదాలు నియంత్రణకు తగు జాగ్రత్తలు పాటించాలని ముమ్మిడివరం అగ్నిమాపక కేంద్రం ఇన్ ఛార్జ్ అధికారి కెవిఎం.కొండబాబు సూచించారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని స్థానిక జనతా క్లినిక్ నందు శుక్రవారం అగ్ని ప్రమాదాలు సంభవించకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై యజమన్యానికి మరియు సిబ్బందికి అవగాహన కల్పించారు.అదే విధంగా ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమం లో కె ఎస్ఎన్.నారాయణ శ్రీను బాబు లతో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటులో దంత వైద్యుడు వెంకటేశ్వర్లు మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

ద్రాక్షారామంలో దంత వైద్యులు గా పేరుగాంచిన డాక్టర్ ఇళ్ళ చిన వెంకటేశ్వర్లు (72) శుక్రవారం గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయనకు భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. ద్రాక్షారమ పరిసర ప్రాంతాల్లో 55 ఏళ్ల పాటుగా దంత వైద్య సేవలు అందించి ఆయన పేరుగా ంచారు. ఆయన మృతికి రాష్ట్ర ఆర్ఎంపి వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి డాక్టర్ గునిపే శోభన్ బాబు, రామచంద్రపురం డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్వి కష్ణారావు, డివిజన్ కార్యదర్శి సిహెచ్ దేవానంద్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ కెవివి.సత్యనా రాయణ, ట్రెజరర్ డాక్టర్ చినబాబు, డాక్టర్ పివివి.సత్యనా రాయణ తదితరులు చిన వెంకటేశ్వర్లు మృతికి సంతాపం వ్యక్తం చేశారు.

నియోజవర్గ స్థాయి మహిళల ఆత్మీయ సదస్సు

ప్రజాశకి-కొత్తపేట

కొత్తూరు సెంటర్లో ఎస్జెఆర్ ఫంక్షన్ హాల్లో శు క్రవారం కొత్తపేట, రావులపాలెం మండలాల మహిళలతో జరిగిన ఆత్మీయ సమావేశంలో కొత్తపేట నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎంఎల్ఎ అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుపడాలంటే కూటమి ప్రభుత్వ రావాల్సిన అవసరం ఎంతైనా వుందని అందుకోసం మహిళలంతా తమ వంతు కృషి చేయాలని కోరారు. అలాగే ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లోని ఫంక్షన్ హాల్ లో జరిగిన మండల మహిళల ఆత్మీయ సమావేశంలో సత్యానందరావు మాట్లాడుతూ ఒక ఓటు తనకు, మరో ఓటు ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న బాలయోగి తనయుడు హరీష్ మాథూర్కు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవి.సత్యనారాయణరెడ్డి, బూసి జయలక్ష్మి, దండంగి మమత, దుర్గ పల్లి శాంతి ముద్రగడ నాగమణి సరేళ్ల సరిత తదితరులుపాల్గొన్నారు

గ్రామాల్లో జనసేన నేతల ప్రచారం

ప్రజాశక్తి -మామిడికుదురు

పి.గన్నవరం మండలంలో మొండేపులంక, నాగుల్లంక గ్రామాలలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి పి.గన్నవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ శుక్రవారం ప్రచారం నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా తనను అందరించి ఎం ఎల్ ఎ గా గెలిపిస్తే మీ సేవకుడిగా పని చేస్తానని ఆయన అన్నారు ఈ ప్రచారం లో జెడ్పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు, డొక్కా నాథ్‌బాబు, ఆరుమిల్లి లాల్ బాబు, పి.గన్నవరం సర్పంచ్ బొండాడ నాగమణి, నాగుల్లంక సర్పెంచ్ యల్లమిల్లి కృష్ణ వేణి పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న వ్యయ పరిశీలకులు ఆశిష్

ఎన్నికల ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎన్నికల అధికారులు, సిబ్బంది సార్వత్రిక ఎన్నికలనిర్వహణలో ఎటువంటి ఇబ్బందులకూ గురికాకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎ.ఆశిష్ అన్నారు. శుక్రవారం ఆయన నామినేషన్ల ప్రక్రియలో భాగంగా రిటర్నింగ్ ఆఫీసర్ జె.సీతారామారావుతో కలిసి నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించారు. ఇప్పటివరకు జరిగిన ఎన్నికల ప్రక్రియ రికార్డులను పరిశీలించారు. అభ్యర్థుల వ్యయ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వివిటి, విఎస్‌టి బృందాల కోసం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తనిఖీ చేశారు. ఇప్పటివరకు ఎఫ్ఎస్‌టి బృందాలు స్వాధీనం చేసుకున్న నగదు వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ప్రక్రియపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఎఒ సుబ్రహ్మణ్యం, తహశీల్దారు శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్లు భాను కుమార్, పద్మజ పాల్గొన్నారు.

ఓటర్లను ప్రభావితం చేయకుండా చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

సాధారణ ఎన్నికలు -2024 ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు నగదు, మద్యం వంటి వాటితో ఓటర్లను ప్రభావితం చేయకుండా చర్యలు చేపట్టాలని కాకినాడ పార్లమెంటు నియోజకవర్గం వ్యయ పరిశీలకులు సాదిక్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కాకినాడ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకులు సాదిక్ అహ్మద్, తుని, ప్రత్తిపాడు, పిఠాపురం, కాకినాడ రూరల్ నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు యోగేష్ కుమార్, పెద్దాపురం, కాకినాడ పట్టణం, జగ్గంపేట నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు ఎ.ఆశిఫ్ బృందం ట్రాన్స్ పోర్ట్, లీడ్ బ్యాంక్, ఎక్సైజ్, పోలీస్, కమర్షియల్ టాక్స్, పోస్టల్, కోస్ట్ గార్డ్, ఇన్‌కం టాక్స్ తదితర శాఖల అధికారులతో ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాద్దిక్ అహ్మద్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు 2024కు సంబంధించి కాకినాడ జిల్లాలో పార్లమెంట్, శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు. నగదు, మద్యం, ఇతర వస్తువులతో ఓటర్లను ప్రభాతం చేయకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంకులలో అనుమానాస్పదంగా జరిగే లావాదేవీలు, బదిలీలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. మద్యం అక్రమంగా తరలించకుండా చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్‌పి ఎంజెవి.భాస్కర రావు, ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సిహెచ్ఎస్‌వి.ప్రసాద్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్‌కెబివి.ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి శ్రీరామ కోటేశ్వరరావు, కమర్షియల్ టాక్స్, పోస్టల్, కోస్ట్ గార్డ్, ఇన్కమ్ టాక్స్, కస్టం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి -కరప

కరప మండలం వాకాడ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఒక వ్యక్తి మతి చెందిన దుర్ఘటన చోటు చేసుకుంది. కరప పోలీసులు తెలిపిన వివరాల మేరకు పెద కొత్తూరు గ్రామానికి చెందిన కోన శ్రీను (42) పెదకొత్తూరు గ్రామం నుండి కాకినాడ వైపుగా తన మోటార్ సైకిల్‌పై వస్తుండగా వాకాడ గ్రామం చివరి మలుపు వద్దకు వచ్చేసరికి గుర్తు తెలియని వాహనం ఢీకొని తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటనపై మృతుని సోదరుడు అన్నయ్య కోన రాంబాబు ఫిర్యాదుపై ఎఎస్ఐ వి.సూరిబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రైవేట్ స్కూళ్లలో అడ్మిషన్లు షురూ..

ఇష్టారీతిన ఫీజుల వసూళ్లు
స్కూళ్లలోనే పుస్తకాలు, యూనిఫారాల విక్రయం
ఉక్కిరి బిక్కిరవుతున్న తల్లిదండ్రులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

జిల్లాలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై అధికారుల నియంత్రణ కరువైంది. ఏటా ఫీజులు పెంచుతూ భారీగా వసూలు చేస్తున్నా కనీస చర్యలు తీసుకునే వారు లేరు. విద్యార్థి సంఘాలు, తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకునే వారు లేదు. నామమత్రంగా తనిఖీ చేస్తూ వదిలేస్తున్నారు. గుర్తింపు లేని పాఠశాలలపైనా చర్యలు చేపట్టడం లేదు. కొన్ని పాఠశాలలకు నోటీసులు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. జిల్లావ్యాప్తంగా 650 ప్రైవేట్ పాఠశాలలు. కార్పొరేట్, ఈ ప్రైవేట్ విద్యాసంస్థలల్లో లక్షా 25 వేల వరకు విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలల్లో కరొనా సమయంలో ఆన్‌లైన్ పేరిట కార్పొరేట్ విద్యాసంస్థలు తరగతులు నిర్వహించి భారీగా ఫీజులు వసూలు చేశారు. విద్యార్థులకు నామమాత్రం తరగతులను నిర్వహించి మొత్తం ఫీజును తీసుకున్నారు.

ఫౌండేషన్ పేరుతో అదనపు వసూలు

ప్రస్తుత విద్యాసంత్సరం మొదటినుంచే భారీగా ఫీజులను పెంచారు. కార్పొరేట్ పాఠశాలల్లో ఐఐటి ఇతర ఫౌండేషన్‌ల పేరిట తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పి సంవత్సరానికి రూ.20 వేల నుంచి రూ.60 వేల వరకు సంస్థలను బట్టి ఫీజులను వసూలు చేస్తున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలు నెలవారీగా రూ.1500 నుంచి రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నాయి. ఫీజులు ఒకేసారి 20 నుంచి 40 శాతం వరకు పెరగడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తరగతి గదుల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వెలుతురు, గాలితో పాటు శుభ్రత ఉండాలి. చాలా పాఠశాలల్లో రేకుల భవనాలే తరగతి గదులుగా కొనసాగుతున్నాయి. ఎలాంటి వెలుతురు ఉండడం లేదు. పిల్లలకు ఆడుకోవడానికి కూడా గ్రౌండ్ లేదు. అనుమతుల సమయంలో విద్యాశాఖ చేతివాటం వల్ల విద్యార్థులకు క్రీడాసౌకర్యాలు ఎండమావిగా మారుతున్నాయి. పాఠశాల యాజమాన్యాలు వారికి అనుకూలమైన వారిని పెట్టుకుని పేరెంట్స్ కమిటీల సమావేశాలను కాగితాలకే పరిమితం చేస్తున్నాయి.

యథేచ్ఛగా యూనిఫారాలు, పుస్తకాల విక్రయం

నోట్ పుస్తకాలు, బ్యాగులు, స్కూల్ డ్రెస్‌ల పేరు మీద భారీగా వసులు చేస్తున్నారు. జిల్లాలో కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు కొన్ని తరగతులకే అనుమతులు తీసుకుని అదనపు తరగతులను నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అనుమతులు లేకుండా తరగతులను కొనసాగిస్తున్నారు. 10వ తరగతిలో వేరే పాఠశాలల పేరు మీద అనుమతులు తీసుకోవడం, ప్రైవేట్ క్యాండెట్‌గా పరీక్షలు రాయించడం వంటివి చేస్తున్నారు. ఇదంతా విద్యాశాఖధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారంలో ప్రతి సంవత్సరం భారీగానే చేతులు మారుతున్నాయి. నగరంలో పలు చోట్ల ప్రైవేట్ విద్యాసంస్థలు నిర్వాహకులు గుర్తింపు లేకుండానే పాఠశాలల నిర్వహణ చేస్తున్నారు.

పాఠశాలల్లో ఫీజులు భారీగా పెంచారు..

ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు బాగా పెంచారు. కరోనా తర్వాత ఖర్చులు పెరిగాయని 30 శాతం వరకు అధికంగా వసూలు చేస్తున్నారు. ఒకటో తరగతికి రూ.20 వేలు చెల్లించాలని కోరారు. బుక్స్, డ్రెస్‌లకు అధికంగా తీసుకుంటున్నారు. ఇద్దరు పిల్లలకు గత సంవత్సరం కంటే 30 శాతం అధికంగా ఖర్చుపెట్టాల్సి వస్తోంది. ప్రైవేట్‌లో ఫీజులు ఇలా పెంచితే చదివించే పరిస్థితి లేదు. అధికారులు పర్యవేక్షణ పెరగాలి. ఫీజుల నియంత్రణ చట్టాలు పటిష్టంగా అమలు చేయాలి.

- ఎస్.వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం, ఆర్యాపురం.

సిఎం వైఎస్.జగన్‌కు ఘన స్వాగతం

ప్రజాశక్తి-గండేపల్లి, సామర్లకోట

సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ముఖద్వారం వద్ద సిఎం వైఎస్.జగన్‌కు ఆదిత్య యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్, విద్యా సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, ఆదిత్య సిబ్బంది, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. వేలాదిగా తరలి వచ్చిన విద్యార్థులు జగన్మోహన్ రెడ్డికి 600 అడుగుల బ్యానర్‌తో థాంక్యూ సిఎం సార్ అంటూ స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. 'అన్న మీ ఆరోగ్యం జాగ్రత్త' 'ఆల్ ది బెస్ట్ సార్" అనే ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డిని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి తన వాహనంలోకి పిలిచి కొద్ది సేపు ముచ్చటించారు. అనంతరం అభివాదం చేసుకుంటూ ముఖ్యమంత్రి తన కాన్వాయ్‌తో పెద్దాపురం తరలి వెళ్లారు.

గండేపల్లిలో సిఎం వైఎస్.జగన్‌కు విద్యార్థుల స్వాగతం

సిఎం జగన్ బస్సు యాత్రకు సామర్లకోటలో ఘన స్వాగతం లభించింది. మందుటెండనూ లెక్క చేయక సిఎం వైఎస్ జగన్ రాకకోసం ప్రజలు, అభిమానులు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ వేచి ఉన్నారు. మహిళలు అధిక సంఖ్యలో గుమ్మడి కాయలతో సిఎం జగన్ కోసం వేచి ఉండి హారతులతో స్వాగతం పలికారు. వైసిపి పెద్దాపురం అభ్యర్థి దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో మేము సిద్ధం రోడ్డు షో కు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. పాత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సెంటర్ ప్రజలతో కిటకిటలాడింది. రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్ అవాల రాజేశ్వరి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో సామర్లకోట నుంచి పెద్దాపురం ఎడిబి రోడ్డు మీదుగా మోటారు సైకిల్ ర్యాలీని చేపట్టారు. రోడ్డు షోగా వచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అభివాదం చేస్తూ పలకరించారు. దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సురేష్ సిఎం జగన్‌కు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. మూడు గంటలు ఆలస్యంగా సిఎం రోడ్ షో సామర్లకోట చేరుకుంది. ఉదయం 10 గంటల నుంచి ఎడిబి రోడ్డు మీదుగా వాహనాల రాకపోకలను పోలీసులు నిలిపి వెయ్యగా ప్రయాణికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ కృష్ణమూర్తి, బొడ్డు తులసి మంగ తాయారు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజెస్, నెక్కంటి సాయి ప్రసాద్, ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, జెడ్పిటీసీ ఎలిశెట్టి అమత నరేష్, వైసీపీ రాష్ట్ర నాయకులు దవులూరి సుబ్బారావు, ఆవాల లక్ష్మీనారాయణ, డాక్టర్ గోరకపూడి చిన్నయ్య దొర, పార్టీ పట్టణ అధ్యక్షులు మద్దాల శీను, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు పాగా సురేష్ కుమార్ పాల్గొన్నారు.

సామర్లకోటలో అభివాదం చేస్తున్న సిఎం వైఎస్.జగన్

వైసిపి నుంచి టిడిపిలోకి వలసలు

ప్రజాశక్తి - తాళ్లరేవు

గత ఎన్నికల్లో వైసిపికి కంచుకోటగా ఉన్న తాళ్ళరేవు మండలం గాడిమొగ పంచాయతీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. ఇటీవల గాడిమొగ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, ఎంపిటిసి వనమాడి వేణి సహా అధిక సంఖ్యలో మహిళలు టిడిపిలో చేరారు. శుక్రవారం గాడిమొగ గ్రామం నుంచి గ్రామ పెద్ద మల్లాడి పేర్రాజు ఆధ్వర్యంలో పలువురు యువకులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పొన్నాడ వెంకట సతీష్ కుమార్ నామినేషన్ సందర్భంగా మండలం నుంచి అధిక సంఖ్యలో మత్స్యకారులు నామినేషన్‌కు ర్యాలీగా వెళ్లగా, అదే రోజునే గాడిమొగ నుంచి మత్స్యకార యువత టిడిపిలోకి వెళ్లారు. వీరికి మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు స్థానిక మండల కార్యాలయం వద్ద తెదేపా కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గాడిమొగ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, టిడిపి నాయకులు సీతారామరాజు, సంగాడి కామేశ్వరరావు, పెసింగి ఈశ్వరరావు, మహిళలు ఉన్నారు.

దాట్ల సమక్షంలో టిడిపిలో చేరిన గాడిమొగ వాసులు

జనసేన అభ్యర్థి దుర్గేష్‌కు మాతృవియోగం

ప్రజాశక్తి-నిడదవోలు

జనసేన పార్టీ నిడదవోలు నియోజకవర్గ అభ్యర్థి కందుల దుర్గేష్ తల్లి మేడ పద్మావతి శుక్రవారం మృతి చెందారు. ఆమెకు ఐదుగురు సంతానం. ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధ పడుతున్నారు. శుక్రవారం దుర్గేష్ నామినేషన్ కార్యక్రమం రోజున ఆమె మతి చెందారని సమాచారం తెలియడంతో నిడదవోలు నియోజకవర్గం ప్రజలు దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ విషయం తెలిసిన వెంటనే హుటాహుటిన మాజీ ఎంఎల్ఎ బూరుగపల్లి శేషారావు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమ్మని వెంకటేశ్వరరావు, ఉమ్మడి పార్టీల పార్టీ శ్రేణులు అభిమానులు రాజమహేంద్రవరం వెళ్లి దుర్గేష్ మాతృమూర్తికి నివాళులర్పించారు.

ఓటరు గుర్తింపు కార్డు లేదా ప్రత్యామ్నాయ పత్రాలివిగో..

ఓటర్ల జాబితాలో పేర్లు ఉండి ఓటర్ గుర్తింపు కార్డు పోగొట్టుకున్నా, కార్డు లేకున్నా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల సంఘం నిర్దేశించిన ఫొటో డాక్యుమెంటులో ఏదో ఒకదాన్ని చూపించి ఓటు హక్కును వినియోగించుకునే అవకాశముంది. ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డులేని ఓటర్లు ఎన్నికల కమిషన్ సూచించిన గుర్తింపు పత్రాలు పాస్‌పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, కేంద్ర రాష్ట్ర, పబ్లిక్ సెక్టార్ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు సర్వీస్ ఐడెంటి కార్డు, ఫొటోతో ఉన్న బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ పాస్ పుస్తకం, పాన్ కార్డు, కార్మిక మంత్రిత్వశాఖ జారీచేసిన స్మార్ట్ కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ కార్డు, ఫొటో కలిగిన పెన్షన్ డాక్యుమెంటు, ఎంపీలు, ఎంఎల్‌ఏలు, ఎంఎల్‌సిలకు జారీచేసిన అధికార గుర్తింపుకార్డులు, ఆధార్ కార్డును చూపించి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

36వ వార్డులో ఆదిరెడ్డి వాసు ప్రచారం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

త్వరలో జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి తనను ఎంఎల్‌ఎగా గెలిపించాలని టిడిపి రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ ఓటర్లను కోరారు. స్థానిక 36వ డివిజన్‌లో మాజీ కార్పొరేటర్ తంగెళ్ల బాబీ ఆధ్వర్యాన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాజమండ్రి సిటీ ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను, ఎంపీగా పోటీ చేస్తున్న దగ్గుబాటి పురందేశ్వరిని గెలిపించాలని కోరారు. సూపర్ సిక్స్ మ్యానిఫెస్టోతో పాటు రాజమండ్రి అభివృద్ధికి తాను చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతో ముద్రించిన మ్యానిఫెస్టోను ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రజలకు పంపిణీ చేశారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది కూటమే నని, కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమానికి చేపట్టాల్సిన అన్ని చర్యలూ చేపడుతుందని ఆదిరెడ్డి శ్రీనివాస్ ఈ సందర్భంగా అన్నారు. సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఏనాడో బాటలు వేసిందన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలంతా కష్టాలు పడ్డారన్నారు. వైసిపి పట్ల ప్రజల్లో ఎంతటి వ్యతిరేకత ఉందో 18న తన నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి వచ్చిన జన సందోహం... సిఎం జగన్ నిర్వహించిన

ఓట్లు అభ్యర్థిస్తున్న ఆదిరెడ్డి వాసు

రోడ్ షోకు వచ్చిన పలుచటి జనాన్ని బట్టే తెలుస్తోందన్నారు. ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. నగరంలో సుందరీకరణను అభివృద్ధి అని చెప్పుకుంటూ వైసిపి అభ్యర్థి మార్గాని భరత్ రామ్ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. సుందరీకరణకు... అభివృద్ధికి తేడా తెలియని వారు మనకు అవసరమా అంటూ ప్రశ్నించారు. అభివృద్ధి అంటే శాశ్వతంగా నిలిచి ఉండాలి కానీ గాలి వానకు కొట్టుకుపోకూడదన్నారు. మంచి చేసేది ఎవరు... చెడు చేసింది ఎవరో ప్రజలకు బాగా తెలుసని, రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమికి అధికారం ఇచ్చి వైసిపికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ ప్రచారంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రచారానికి భానుడి దెబ్బ

భారీగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు

ఎండల్లో అభ్యర్థులకు తప్పని అవస్థలు

బిజీ షెడ్యూల్ నడుమ హోరెత్తిస్తున్న ప్రచారం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఎన్నికల సమయం సమీపిస్తున్న వేళ అభ్యర్థుల్లో టెన్షన్ మరింత పెరుగుతుంది. గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఇదే సందర్భంలో జిల్లాలో గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ప్రచారానికి ఎండలు ఆటంకంగా మారాయి. సమయం తక్కువగా ఉండటంతో అభ్యర్థులు టైట్ షెడ్యూల్‌ను రూపొందించుకుని అందుకు అనుగుణంగా ప్రచారానికి యాప్ ద్వారా అనుమతులు తీసుకుంటున్నారు. ఉదయం 8 గంటల నుంచి

రాజమహేంద్రవరంలో గోరంట్ల ప్రచారం

మొదలుకొని రాత్రి 8 గంటల వరకు ప్రచార పర్వంలో పాల్గొంటున్నారు. వారం రోజుల నుంచి ఉష్ణోగ్రతల్లో భారీగా మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీంతో పలు నియోజకవర్గాల్లో అభ్యర్థులు ప్రచారంలో ఆపసోపాలు పడుతున్నారు. ఉదయం 9 గంటలకే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. అయినప్పటికీ తప్పనిసరి పరిస్థితుల్లో అభ్యర్థులు ప్రచారంలో ముందుకు సాగుతున్నప్పటికీ ఎండ వేడిమిని తట్టుకోలేక వారి వెంట వచ్చే అనుచరులు, పార్టీ కార్యకర్తలు వెనకడుగు వేస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.

బోసిపోతున్న రహదారులు

జిల్లాలో ఎండలు దారెత్తిస్తున్నాయి. అన్ని మండలాల్లోనూ వడగాలుపులు వీస్తున్నాయి. కొన్నిచోట్ల రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. పట్టణ ప్రాంతాల్లో జనం విలవిలాడుతున్నారు. ఇదే సందర్భంలో తప్పనిసరి పరిస్థితుల్లో అభ్యర్థులు ప్రచారంలో పాల్గొంటుండగా ఎండలు ముదురుతున్న వేళ జనం పలుచగానే దర్శనమిస్తున్నారు. ఎక్కడికక్కడ రహదారులు బోసిపోతున్నాయి. ఉదయం 11 గంటలు దాటితే నిర్మానుష్యంగా దర్శనమిస్తున్నాయి. అభ్యర్థుల తమ ప్రచారానికి ఒకపక్క జనం కరువవ్వడంతో పాటు ఎండల వల్ల ప్రజల్లో అంతగా స్పందన కూడా కనిపించడం లేదు. కొన్ని నియోజకవర్గాల్లో అధికార పక్షంతో పాటు కూటమి అభ్యర్థులు జనాలకు భోజనం, ఇతర ఖర్చులను ఇచ్చి వెంట తిప్పుకుంటున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. కొన్ని నియోజకవర్గాల్లో ఉదయం 7 గంటల నుంచే ప్రచారం మొదలుపెట్టి 10 గంటలలోపు ముగిస్తున్నారు. అలాగే సాయంత్రం 4 గంటల తర్వాత నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రచారం చేస్తున్నారు. అయితే గట్టి పోటీ ఉన్న పిఠాపురం, కాకినాడ సిటీ, కాకినాడ రూరల్ వంటి నియోజకవర్గాల్లో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా ఇంటింటా ప్రచారంలో పాల్గొంటున్నారు. పిఠాపురం వైసిపి అభ్యర్థి వంగా గీత గురువారం పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెంలో ప్రచారం నిర్వహిస్తుండగా వడదెబ్బకు గురై అలసిపోయి కొంతసేపు ప్రచారాన్ని నిలుపుదల చేశారు. విశ్రాంతి తర్వాత తిరిగి కొనసాగించారు. ఇలా పలువురు అభ్యర్థులు ఎండ సమస్యలతో సతమతమవుతున్నారు.

దగ్గర పడుతున్న సమయం

వచ్చే నెల 13న పోలింగ్ జరగనుంది. ఇప్పటికే నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం గురువారం నుంచి మొదలైంది.తొలి రోజు ఐదుగురు నామినేషన్లు వేశారు. ఈనెల 25 వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. 26న వాటిని పరిశీలిస్తారు. ఈనెల 29 వరకు ఉపసంహరణకు అవకాశం ఇచ్చారు. అదే రోజున పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను కూడా ప్రకటిస్తారు. ఈ నేపథ్యంలో పోలింగ్ కు

మండుటెండలో పిఠాపురంలో వంగా గీత ప్రచారం

సమయం దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థుల్లో కంగారు ఎక్కువైంది. గట్టి పోటీ ఉన్న నియోజకవర్గాల్లో మండుటెండలను సైతం లెక్కచేయకుండానే హెూరాహెూరీ ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంటింటా ప్రచారంతో పాటు మోటార్ సైకిల్ ర్యాలీలు, రోడ్డు షోలు ఇలా అవకాశం ఉన్నచోట, సందర్భం వచ్చినప్పుడల్లా వివిధ రూపాల్లో ప్రచారాలు చేపడుతున్నారు.

పైలాకు కండువా కప్పుతున్న జగన్

సిఎం సమక్షంలో పలువురు వైసిపిలో చేరిక

18వ రోజు బస్సు యాత్రలో భాగంగా కాకినాడలో పర్యటించిన సిఎం జగన్ సమక్షంలో పలువురు నాయకులు వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి సిఎం జగన్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఏలేశ్వరం : ఏలేశ్వరానికి చెందిన యువనేత జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పైలా సుభాష్ చంద్రబోస్ శుక్రవారం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. బోస్‌తో పాటు పట్టణ టిడిపి అధ్యక్షుడు సతివాడ రాజేశ్వరరావు, వార్డ్ కౌన్సిలర్ జి.వీర్రాజు, చింతల పాండవులు, సురేంద్ర పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్, ఎంఎల్‌ఎ అభ్యర్థి వరుపుల సుబ్బారావు, ఎంఎల్‌సి అనంత ఉదయభాస్కర్ ఉన్నారు.

సామర్లకోట : కాకినాడ మాజీ ఎంపీ, పెద్దాపురం మాజీ ఎంఎల్‌ఎ తోట గోపాలకృష్ణ తనయుడు తోట సుబ్బారావు నాయుడు సిఎం వైఎస్.జగన్ సమక్షంలో వైసిపిలో చేరారు. పెంటి రాజాపురం సిఎం క్యాంపు వద్ద కాకినాడ వైసిపి ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ఆధ్వర్యంలో తోట సుబ్బారావు నాయుడుకు సిఎం జగన్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కురసాల కన్నబాబు, పెద్దాపురం అభ్యర్థి దవులూరి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.


సిఎం జగన్‌తో తోట సుబ్బారావు

పెదబ్రహ్మదేవం గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గోదావరి డెయిరీ మాజీ అధ్యక్షుడు, జనసేవ నాయకులు మలకల సూర్య ప్రభాకరరావు (చంటిబాబు) రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి సమక్షంలో శుక్రవారం వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. సిఎం జగన్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కాకినాడ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ ,పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థి దవులూరి దొరబాబు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు తదితరులు ఉన్నారు.

రెండో రోజు పలువురు నామినేషన్లు

నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన రెండో రోజైన శుక్రవారం పలువురు ప్రముఖులు నామినేషన్లను దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 29 మంది నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎంపీ స్థానాలకు మూడు, అసెంబ్లీ స్థానాలకు 26 మంది నామినేషన్లను దాఖలు చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల కోలాహలంతో పండుగ వాతావరణం నెలకొంది.

ప్రజాశక్తి - యంత్రాంగం

గోపాలపురంలో నామినేషన్ వేస్తున్న వనిత

• గోపాలపురంలో తానేటి వనిత నామినేషన్

గోపాలపురం : మంత్రి డాక్టర్ తానేటి వనిత గోపాలపురం నియోజకవర్గ వైసిపి ఎంఎల్‌ఎ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. శుక్రవారం ఉదయం యర్నగూడెం క్యాంపు కార్యాలయం నుంచి వేలాది మందితో ర్యాలీగా గోపాలపురం చేరుకున్నారు. అడుగడుగునా మహిళలు హారతులు పట్టారు. దేవరపల్లి ఆంజనేయస్వామి వారి ఆలయంలో కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్‌కు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అలాగే జొన్నకూటి బాబాజీరావు నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తానేటి శ్రీనివాస్, జొన్నకూటి విజయ్ మోహన్ కుమార్, చెలికాని రాజబాబు, గన్నమని వెంకటేశ్వరావు(జీవీ), ఇళ్ల భాస్కరరావు పాల్గొన్నారు.

• ముప్పిడి, అరిగెల, బొంతా నామినేషన్ల దాఖలు

కొవ్వూరు రూరల్ : కొవ్వూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ముప్పిడి వెంకటేశ్వరరావు నామినేషన్ దాఖలు చేశారు. కాంగ్రెస్ పార్టీ తరుపున అరిగెల అరుణకుమారి రాజమండ్రి ఎంపీ అభ్యర్థి గిడుగు రుద్రరాజు, గెడ్డం సాయిబాబాలతో కలసివెళ్లి నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ తరపున బొంతా శ్యామ్ రవిప్రకాష్ నామినేషన్ వేశారు.

• వరుపుల సుబ్బారావు నామినేషన్

ఏలేశ్వరం : ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి అభ్యర్థిగా వరుపుల సుబ్బారావు శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో తన స్వగ్రామం నుంచి వరుపుల ర్యాలీగా తరలి వెళ్లారు. ప్రత్తిపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీనివాసరావుకు ఆయన నామినేషన్ పత్రాలు అందించారు. ఆయన వెంట ఎంఎల్‌సి అనంతబాబు, శంఖవరం ఎంపిపి పర్వత రాజబాబు, ప్రముఖ పారిశ్రామికవేత్త తాళ్లూరి గొల్లజీరావు, వరుపుల సూరిబాబు ఉన్నారు.

• కాంగ్రెస్ అభ్యర్థి ధర్మారావు నామినేషన్

ముమ్మిడివరం : ముమ్మిడివరం అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాలేపు ధర్మారావు నామినేష్ వేశారు. ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి వి.మదన్‌మోహన్‌రావుకు ఆయన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ధర్మారావును పార్టీ మండల అధ్యక్షుడు దివి వెంకటేశ్వరరావు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.జగ్గపరాజు, పి.ఉదయభాస్కరవర్మ, ఐ.పండుబాబు, సిపిఎం నాయకులు పాము బాలయ్య, దొమ్మేటి వీరరాఘవులు, జి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

• అట్టహాసంగా పొన్నాడ నామినేషన్

ముమ్మిడివరం: సార్వత్రిక ఎన్నికల్లో ముమ్మిడివరం అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ శుక్రవారం వేలాదిగా తరలొచ్చిన కార్యకర్తలు, అభిమానుల మధ్య అట్టహాసంగా నామినేషన్ వేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి సతీష్‌కుమార్‌కి నామినేషన్ పత్రాలను సమర్పించారు. పి.చిట్టిరాజు, ఏడిద చక్రపాణిరావు, సంసాని నాగేశ్వరరావుకు ప్రతిపాదించారు. ముమ్మిడివరం రోడ్లన్నీ కిక్కిరిశాయి.తాళ్లరేవు, ఐ.పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల నుండి వేలాది మంది మండు టెండను సైతం లెక్క చేయకుండా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కొండలమ్మ చింత వద్ద ఆలయంలో అభ్యర్థి పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్‌కుమార్, ఎంపిపిలు కోలా గంగాభవాని, పాలెపు లక్ష్మి, మోర్త మిరియం జ్యోతి, జడ్‌పిటిసి సభ్యులు ముదునూరి సతీష్‌రాజు, నేలా కిషోర్, కుడిపూడి శంకరరావు, కోలా బాబ్జి, హితకారిణి సమాజం చైర్‌పర్సన్ కాశి మునికుమారి, నల్లా నరసింహమూర్తి, పిన్నమరాజు శ్రీనురాజు, ఎజిపి.తిరుకోటి శాంతిసుధా, చెల్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.అలాగే ఇండిపెండెంట్ అభ్యర్థులుగా సత్తిరాజు, ఎస్‌వియువిఆర్ఎస్.స్వామి, బీర రాజ్‌కుమార్ నామినేషన్ వేశారు.

• కందుల దుర్గేష్ నామినేషన్

నిడదవోలు : నిడదవోలు నియోజకవర్గం జనసేన అభ్యర్థి కందుల దుర్గేష్ శుక్రవారం నామినేషన్ వేశారు. తొలుత జనసేన పార్టీ కార్యాలయం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆర్‌వి.రమణానాయక్‌కు నామినేషన్ పత్రాలు అందించారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో మాజీ మంత్రి జవహర్, మాజీ ఎంఎల్‌ఎ బూరుగుపల్లి శేషారావు, టిడిపి, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బివిఎస్ఎన్ ప్రసాద్, రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, డివి.కృష్ణారావు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్‌లో నామినేషన్ వేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి పంతం నానాజీ

• ఘనంగా పంతం నానాజీ నామినేషన్

కాకినాడరూరల్ : కాకినాడ రూరల్ అసెంబ్లీ స్థానానికి జనసేన ఎంఎల్‌ఎ అభ్యర్థిగా పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) నామినేషన్ దాఖలు చేశారు. కాకినాడ రూరల్ ఆర్‌ఒ కార్యాలంయలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కో-ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి, కో-ఆర్డినేటర్ కటకంశెట్టి బాబి, సినీ నటుడు పథ్వీరాజ్, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరి రామ్‌కుమార్, జనసేన జిల్లా అధ్యక్షుడు రామస్వామి, నురుకుర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

• కాకినాడలో వనమాడి నామినేషన్

కాకినాడ : కాకినాడ సిటీ అసెంబ్లీ టిడిపి అభ్యర్థిగా వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) నామినేషన్ దాఖలు చేశారు. జగన్నాథపురంలోని తన స్వగహం నుండి భారీ ర్యాలీగా నగరపాలక సంస్థ కార్యాలయంనకు చేరుకుని అక్కడ నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట కాకినాడ పార్లమెంట్ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, బిజెపి నాయకులు గట్టి సత్యనారాయణ, పైడా కష్ణమోహన్, జనసేన నాయకులు చిక్కాల దొరబాబు, సంగిశెట్టి అశోక్ టిడిపి నాయకులు మల్లిపూడి వీరు, మాజీ మేయర్ సుంకర పావని ఉన్నారు.

జగ్గంపేటలో నామినేషన్ వేస్తున్న నెహ్రూ

• రామచంద్రపురంలో ఇద్దరు నామినేషన్

రామచంద్రపురం : రామచంద్రపురం అసెంబ్లీ నియోజకవర్గానికి శుక్రవారం మరో రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. బిఎస్‌పి నుంచి మాత సుబ్రహ్మణ్యం నామినేషన్ దాఖలు చేయగా, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా నుంచి జుత్తుక వెంకట్రావు నామినేషన్ దాఖలు చేశారు

• రాజానగరంలో జక్కంపూడి నామినేషన్

రాజానగరం : రాజానగరం నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా జక్కంపూడి రాజా ఇంద్రవందిత్(రాజా) శుక్రవారం నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఎంపిడిఒ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎ.చైత్రవర్షిణికి అందించారు. తొలుత కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం, రాజానగరం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంఎల్‌ఎ రాజా ఒక సెట్ నామినేషన్ ఆయన సతీమణి రాజశ్రీ ఒక సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. వీరి వెంట గంధం నారాయణరావు, జక్కంపూడి సుకీర్తన, చార్టెడ్ అకౌంట్ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

జగ్గంపేట : జగ్గంపేట నియోజకవర్గ టిడిపి అభ్యర్థి జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రూ) శుక్రవారం నామినేషన్ వేశారు. తొలుత ఆయన రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద కు చేరుకుని ఎన్నికల అధికారి ఎం.శ్రీనివాసరావుకి నామినేషన్ పత్రాలు అందించారు. ఆయన వెంట జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గం ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, కొత్త కొండబాబు, తదితరులు ఉన్నారు.

కాకినాడలో నామినేషన్ వేస్తున్న వనమాడి

కొవ్వూరులో బొంతా శ్యామ్‌రవిప్రకాష్ నామినేషన్

నిడదవోలులో కందుల దుర్గేష్ నామినేషన్

రాజానగరంలో ఎంఎల్ఎ రాజా నామినేషన్

కొవ్వూరులో ముప్పిడి నామినేషన్